www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
ఆదివారం 4, మే 2025
సంపుటి : 15
సంచిక : 189
పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews
akshithatelugudaily


AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

# కులగణన తెలంగాణ విజయం

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న తాజా నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయానికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలోని మల్లన్నపాలెం గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.



వార్త 8లో



# హైదరాబాద్‌లో మిస్ కెనడా సుందరి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హైదరాబాద్‌లో జరుగనున్న మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొననున్న వివిధ దేశాల సుందరీమణుల రాక ప్రారంభమయింది. ఈ మిస్ వరల్డ్ పోటీల కంటెస్టర్లు ఈ నెల 6 వతేదీ నుండి హైదరాబాద్ కు చేరుకుంటారు. మిస్ కెనడా మిస్ ఎమ్మా డీనా కాథరిన్ మోరిసన్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు శనివారం సాయంత్రం చేరుకున్నారు. శంషాబాద్ కు చేరుకున్న మిస్ కెనడాకు తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాల ప్రకారం అధికారులు ఘన స్వాగతం పలికారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

వివరాలు 2లో..

- సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి
- హిమాయత్‌నగర్‌లో బియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు.

## 42 సార్లు హస్తిన పయనం

# సాధించిందేది?

- ఉపాధి కూలీల పనిదినాలు తగ్గినా పట్టింపేది
- సింఎం రేవంత్‌పై హరీష్‌రావు విమర్శలు



వివరాలు 2లో..

ఉపాధి హామీ పనిదినాలు 2024-25 సంవత్సరానికి 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు తగ్గాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీ వెళ్లినా ఉపాధి పనిదినాలు సగం తగ్గాయని విమర్శించారు. విషయం తెలిసినా కాంగ్రెస్, భాజపా ఎంపీలు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు

- అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు
- పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే
- యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన




వివరాలు 2లో..

పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు.

# గొర్రెల స్కామ్ నిందితులను వదలం

## మంత్రి సీతక్క

మహబూబాబాద్, అక్షిత ప్రతినిధి :



గత కేసీఆర్ ప్రభుత్వ హయాంలో స్కీముల పేరుతో స్కాములు చేసిన వారిని వదలమని మంత్రి సీతక్క హెచ్చరించారు. గొర్లు, చేపల పథకంలో సహా ఎందులో అవినీతి జరిగినా వదలమని అన్నారు. శనివారం కొత్తగూడ మండలం బత్తులపల్లిలో మంత్రి సీతక్క పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడారు. గొర్రెల పంపిణీ స్కీములో డబ్బులు తీసుకున్న వారిని ముక్కుపిండి వసూల్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వంలో ఈ గొర్రెల పథకాన్ని వినుత్నగా అమలు చేస్తామని ప్రకటించారు. రామప్ప వరల్డ్ హెరిటేజ్ కాబట్టి ప్రపంచ దేశాల సుందరీమణులను ఆహ్వానిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## మానవాళి మనుగడకు ఉగ్రవాదం

# ప్రమాదకరం

- దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం
- దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం
- మరోసారి ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ
- అంగోలా అధ్యక్షుడి పర్యటనతో సంయుక్త మీడియాసమావేశం



వార్త 2లో

## రహదారుల అభివృద్ధితోనే

# పెట్టుబడులు సాధ్యం

- తెలంగాణలో రహదారుల విస్తరణకు కృషి
- రేపు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి గడ్కరీ రాక
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



వార్త 2లో

# 42 సార్లు హస్తిన పయనం సాధించిందేది?

## ఉపాధి కూలీల పనిదినాలు తగ్గినా పట్టింపేది

## సిఎం రేవంత్‌పై హరీష్‌రావు విమర్శలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఉపాధి హామీ పనిదినాలు 2024–25 సంవత్సరానికి 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు తగ్గాయని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి 42 సార్లు దిల్లీ వెళ్లినా ఉపాధి పనిదినాలు సగం తగ్గాయని విమర్శించారు. విషయం తెలిసినా కాంగ్రెస్, భాజపా ఎంపీలు మౌనంగా ఉన్నారని మండిపడ్డారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే కూలీల పనిదినాలు పెంచాలని, బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 42 సార్లు ఢిల్లీకి చక్కర్లు కొట్టినా.. తెలంగాణకు సాధించింది ఏం లేదని హరీష్‌రావు విమర్శించారు. ఈ మేరకు శనివారం ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. వారి జీవితాలతో ఆడుకుంటు–ందని హరీష్‌రావు మండిపడ్డారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీష్‌రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పనిదినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024–25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే 4 నెలల వేతనాలు చెల్లించాలని హరీష్‌రావు కోరారు.

# మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

## దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం


## దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం

## మరోఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ

## అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియాసమావేశం

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు. పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టు–ముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు,



ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

## సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి

## హిమాయత్‌నగర్‌లో బియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణగూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ.. భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఎన్నికల కోడ్ వల్ల ఏప్రిల్ నెలలో సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లోని 653 రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కనీసం మార్పులు చేర్పులు కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా వాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీస్‌ల నుంచి వచ్చిన అప్లికేషన్‌ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే పక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ సమగ్ర అభివృద్ధిపై ముందుకు వెళ్తామన్నారు. హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు

## అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు

## పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే

## యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్ లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు– అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ –2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్–1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్–2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజినీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు. మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.

# రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

## తెలంగాణలో రహదారుల విస్తరణకు కృషి

## రేపు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి గడ్కరీ రాక

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తెలంగాణకు రానున్నారు. 5,416 కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. నితిన్ గడ్కారీ అదిలాబాద్ , హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయీ హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని, రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు ఖర్చు ఎందుకని ఆనాడు కొందరు విమర్శించారని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ– కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చుపెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్– శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్లు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్– విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, అన్ని రాష్ట్రాలరాజధానులను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నది. ఈ నిర్మాణం వెనుక ఉన్న ముఖ్యమైన అంశం తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ. 2014 వరకు రాష్ట్రంలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉన్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ విస్తరణ తెలంగాణలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారుల అనుసంధానానికి తోడ్పడిందని అన్నారు. హైదరాబాద్–శ్రీశైలం రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ప్రయాణానికి సంబంధించిన దూరం తగ్గించబడుతుంది. దీనితో పాటు–, హైదరాబాద్–విజయవాడ మధ్య జాతీయ రహదారికి 6 లేన్‌ల నిర్మాణం కూడా జరుగుతుందని ఆయన చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో కొన్ని చోట్ల భూ సేకరణ సమస్యలు తలెత్తుతున్నాయి. భూ సేకరణ ఆలస్యం అయితే, నిర్మాణం కూడా ఆలస్యం అవుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఎంత త్వరగా భూమి సేకరించబడితే, అంత త్వరగా రహదారుల నిర్మాణం పూర్తి అవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాదిమంది కోట్లతో వందల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరుగుతుంది. తెలంగాణకు సంబంధించి 5 ప్రధాన కారిడార్ల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కిషన్ రెడ్డి తెలిపారు.







# విద్యార్థులకు సమ్మర్ క్యాంపు ద్వారా విజ్ఞానంతో పాటు వినోదం...






## ఎంఇఓ.. సలీం షరీఫ్

**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణం పీఎం శ్రీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల యందు " బాల విజ్ఞానమేల సమ్మర్ క్యాంపు" ప్రారంభం జరిగింది. ముఖ్యఅతిథిగా కోదాడ మండల విద్యాధికారి, గెజిటెడ్ హెచ్ఎం ఎండి. సలీం షరీఫ్ పాల్గొని మాట్లాడుతూ.జనవిజ్ఞాన వేదిక, కోదాడ మండల విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రొఫెసర్ , జెవివి సీనియర్ సభ్యులు ముంద్ర ఆదినారాయణ జ్ఞాపకార్థం విద్యార్థులకు సైన్స్ సమ్మర్ క్యాంప్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. నేటి విద్యార్థులలో సైన్స్ టెంపర్ పెంచాలని, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా వాస్తవ పరిస్థితులను అవగాహన చేసుకోవడానికి ఆలోచన శాస్త్రీయ అవగాహన ఏర్పడటానికి బాల్య దశ నుండే సైన్స్ మేళా సమ్మర్ క్యాంపులు ఉపయోగపడతా యని తెలిపారు. జె వివి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గొల్లమూడి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జనవిజ్ఞానికి వేదిక రాష్ట్ర బాధ్యులు ఎస్కే జాఫర్, జిల్లా ఉపాధ్యక్షులు బడుగుల సైదులు, బాయ్స్ హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి, మార్కండేయ , రిటైర్డ్ హెడ్మాస్టర్, జిల్లా పెన్షనర్స్ ప్రధాన కార్యదర్శి బొల్లు రాంబాబు, రామ నరసయ్య, నారపరెడ్డి, ఎస్ కే. కాజామీయా, ఆంజనేయులు, సత్యప్రసాద్, హమీద్ పాల్గొన్నారు. 6 నుండి 9వ తరగతి విద్యార్థులు మే 3 నుండి 15 వరకు ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు, సైన్సు గణితం డ్రాయింగ్ భాషా సంబంధిత విషయాలలో విషయపరిజ్ఞాన అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పోలీసుల నిఘా నీడలో నీట్ ప్రవేశ పరీక్ష




**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరగనున్న నీట్ (యూ.జి) పరీక్ష సజావుగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షకు అభ్యర్థులను కేంద్రంలోనికి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు మాత్రమే అనుమతించాలని. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని.పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్, /(144) సెక్షన్ అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడానికి వీలులేదని, 100 మీటర్స్ వపల ఉన్న అన్నీ జిరాక్స్ షాప్ మూసివేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకొని వెళ్లరాదన్నారు. అన్నీ పరీక్ష కేంద్రాలు సిసి కెమెరాల పర్యాయవేక్షణలో ఉంటాయన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ.. పటిష్ట బందోబస్తు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అలాగే పరీక్ష కు హాజరయ్యే అభ్యర్థులకు సీపీ సూచనలు చేస్తూ అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, 2- పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, 1- పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించేది లేదని, అలాగే షూస్, సాక్స్, బెల్ట్, బంగారు,వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని. ఫుల్ షర్ట్స్ కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్స్పరెంట్/ పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని పోలీస్ కమిషనర్ అభ్యర్థులు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

## వడ్డెర ఓబన్న విగ్రహా ఆవిష్కరణ ఆత్మీయ సభను జయప్రదం చేయాలి

**కోదాడ అక్షిత ప్రతినిధి**



నేడు జరిగే వడ్డెర ఓ బన్న విగ్రహావిష్కరణ ఆత్మీయ సభను జయప్రదం చేయాలని కోదాడ మాజీ ఉపసర్పంచ్ రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు వంటి పులి వెంకటేష్ అన్నారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి పాల్గొని విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వడ్డెర ఓబన్న తొలి తరం స్వాతంత్ర సమరయోధుడు అని తెల్లదొరలను గడగడలాడించిన నిప్పు కనిక అని చరిత్రలో గర్వించదగ్గ సాహస వీరుడు వడ్డెర ఓబన్న అని అన్ని వర్గాల ప్రజలకు కావలసిన మహానీయుడని అన్నారు బస్టాండ్ సమీపంలో విగ్రహావిష్కరణ అనంతరం పబ్లిక్ క్లబ్ లో ఆత్మీయ సభను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలు నా బంధుమిత్రులైన వడ్డెర కులస్తులు పట్టణ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# నీట్ ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**



ఆదివారంనాడునిర్వహించనున్న నీట్ నేషనల్ ఎలిజిబులిటీ కం ఎంట్రన్స్ టెస్ట్అండర్ గ్రాడ్యుయేషన్ -2025 ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం నీట్ పరీక్ష కేంద్రాలైన దూరాజ్ పల్లి లోని తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాల %ఓ% కళాశాల, ఇమంపేట లోని తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల, టి జి ఎస్ డబ్ల్యు ఆర్ స్కూల్, జూనియర్ కళాశాల ఇమంపేట అలాగే సూర్యాపేట పట్టణంలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాల లలో ప్రవేశ పరీక్ష ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 4 పరీక్ష కేంద్రాలలో 890 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. నీట్ ప్రవేశ పరీక్ష -2025 మే 4 ఆదివారం మధ్యాహ్నం 2:00 గంటల నుండి సాయంత్రం 5:00గంటల వరకు జరుగుతుందని అభ్యర్దుల బయోమెట్రిక్ తీసుకుంటున్నందున ఉదయం 11:00 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని మధ్యాహ్నం 1:30 గంటలకు కచ్చితంగా పరీక్ష కేంద్రాల గేట్లను మూసి వేయటం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు అడ్మిట్ కార్డు లో ఉన్న సూచనలు తప్పకుండా పాటించాలని,అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి వెళ్ళేటప్పుడు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కోసం ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ కార్డు లాంటి ఎదో ఒక్క గుర్తింపు కార్డు తీసుకొని రావాలని రీసెంట్ పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, పోస్ట్,కార్డు,సైజుపోటోతీసుకొనిరావాలని తెలిపారు. ఆభరణాలు, ఫుల్ హ్యాండ్ షర్ట్స్, బూట్లు ఉంటే పరీక్ష కేంద్రం లోకి అనుమతి లేదని జామెట్రిక్ బాక్స్ లు, మొబైల్ పొన్స్, బ్లు టూత్, వాలేట్, రిస్ట్ వాచ్,పెన్ను, వాటర్ బాటిల్స్, ఎగ్జామ్ ప్యాడ్స్ అనుమతి లేదని, అభ్యర్థులకి పెన్ను పరీక్ష కేంద్రాలలో ఇవ్వడం జరుగుతుందనిఅన్నారు. అధికారులుఅందరుసమన్వయము చేసుకుంటూ నీట్ ప్రవేశ పరీక్ష సజావుగా జరిగేలా చూడాలని సూచించారు.పరీక్ష సమయంలో అన్ని పరీక్ష కేంద్రాలకు విద్యుత్ అంతరాయము లేకుండా విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాట్లు చేసారని, త్రాగునీరు,హెల్త్ సెంటర్ ఏర్పాట్లు చేస్తున్నట్లు, పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయనున్నట్లు తెలిపారు. ఏమైనాఅభ్యర్థులకి సందేహాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 1433 ఫోన్ చేయాలనీ సూచించారు.ఈ కార్యక్రమం లో ఎ ఎస్పి నాగేశ్వరావు, ఆర్డీఓవేణుమాధవరావు,తహసీల్దార్లు శ్యాం సుందర్ రెడ్డి, కృష్ణయ్య, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ జయలత, సెంటర్ సూపర్ టిడెంట్లు రమేష్, పద్మ, వినోద, యాదయ్య,అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డు లో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బడుగు బలహీన వర్గాల పక్షాన నిలబడి బీసీలకు రావలసిన రిజర్వేషన్ల ను జనాభా దామాషా ప్రకారం వర్తింపజేయాలని ఉద్దేశంతో దేశవ్యాప్తంగా జనగణన లో కులగణన కూడా చేస్తామని చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం పట్ల కృతజ్ఞత భావంతో వారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా బీసీల తరపున ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తూ బీసీలంతా వారికి రుణపడి ఉంటారని అన్నారు. ప్రధాని మోడీ కులగణన నిర్ణయం తీసుకోవడం దేశంలో ఏ రాజకీయ పార్టీ ఘనత కాదని, గత 30, 40 సంవత్సరాల నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని బీసీ సంఘాలన్నీ నిరంతరం అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన పోరాటాలు చేస్తూ ఢిల్లీలో జంతర్ మంతర్ లో ధర్నాలు, పార్లమెంటు ముట్టడిలు చేస్తూ జాతీయస్థాయిలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్ని రాష్ట్రాల బీసీ సంఘం నాయకులతో కమిటీలు ఏర్పాటు చేసి జాతీయస్థాయిలో మేమెంతో మాకంత అనే నినాదంతో కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలు, ధర్నాలు అనేకసార్లు ఢిల్లీ స్థాయిలో చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి సాధించుకున్న ఘనత శ్రీనివాస్ గౌడ్ మరియు బీసీ నాయకులదే అని అన్నారు. ఇప్పటివరకు 78 సంవత్సరాల భారత స్వాతంత్ర పాలనలో పాలకులు బీసీలను ఓట్లు వేసే యంత్రాలు లాగానే చూశారు కానీ బీసీల సంక్షేమాన్ని అభివృద్ధిని పట్టించుకోక పోగా ఉక్కుపాదంతోఅన్చివేసినారనీ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంతా ఐక్యంతో ఉండి తమకు రావలసిన రిజర్వేషన్లు, చట్టసభల్లో, విద్యా ఉద్యోగాలలో, స్థానిక సంస్థలల్లో50% రిజర్వేషన్లు మరియు బీసీల రాజ్యాధికారం వచ్చేవరకు నిరంతరం ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు కంచుకొమ్ముల వెంకట్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న యాదవ్, బండపల్లి శ్రీనివాస్ గౌడ్, తన్నీరు వాసుదేవ్, కోడి లింగ యాదవ్, మమతపురం వెంకటేశ్వర్లు, ఎలగందుల వెంకటేశ్వర్లు, బంటు నాగేందర్, జక్కుల రామచందర్ యాదవ్, గంగాధర జానకి రాములు, తండు కృష్ణ, శీలం శ్రీను, భరత్, తాడూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నిర్దేశించిన లక్ష్యాలు సాధించాలి

**పిహెచ్ సిల ఆకస్మిక తనిఖీ**

**డీఎంహెచ్ఓ డాక్టర్ బి సాంబశివరావు**



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశించారు. శనివారం చెన్నారం, వర్ధన్నపేట, వడ్లకొండ పర్వతగిరి ఆరోగ్య కేంద్రాల్లో ఆకస్మికంగా పర్యటించారు.వైద్యాధికారులను , వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్ లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలన్నారు.అనవసరమైన శస్త్రచికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవాలు జరిగేటట్లు ప్రోత్సహించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పల్లె దవఖాన డాక్టర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వేసవిలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదుఅవుతున్నందున,ఎండ తీవ్రతనుదృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటన తెలిపారు.




వేసవిలో ప్రజలు ఎండ తీవ్రత తో వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై కలెక్టర్ వివరించారు.ప్రజలు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్తవహించాలని,అత్యవసర పరిస్థితి అయితే తప్ప బయటికి రాకూడదని, మద్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల మద్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు ఆయన సూచించారు.ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. అలాగే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రులలో వేసవి తీవ్రత ను దృష్టిలో ఉంచుకొని తగినన్ని మందులు అందుబాటులోఉంచుకోవాలని తెలిపారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎక్కువగా ప్రచారం చేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్ ,టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు త్రాగాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్రవాహనాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండాజాగ్రత్తలుతీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు.చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీపప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసిచికిత్స,అవసరమైనమందులు తీసుకోవాలని అన్నారు. వేసవి కాలంలో పలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**శాలిగౌరారం మే 3 అక్షిత న్యూస్ :**

శాలిగౌరారంలోని విజ్ఞాన జ్యోతి జ్యోతి హైస్కూల్ 2008-09 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు శనివారం స్థానిక ఫంక్షన్ హాల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ను ఘనంగా జరుపుకున్నారు. స్కూల్ నుంచి విడిపోయి 16 సంవత్సరాల తరువాత ఒకరినొకరు ఒకే వేదిక మీద కలుసు కోవడం తో వారి ఆనందానికి అవధులు లేవు. ఒకరి నొకరు ఆప్యాయతగా పలకరించుకొని తమ మనోభావాలు పంచుకున్నారు.పాఠశాలలో చదువుకున్న రోజులను జ్ఞప్తికి తెచ్చుకున్న మైమరచి పోయారు. అనంతరం తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమం లో అప్పటి హెచ్ ఎం, కర స్పాడెంట్ బుడిగె శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పడాల అంతయ్య, కొడవటికంటి సుబ్రహ్మణ్యం శర్మ, రావుల వీరయ్య, అబ్దుల్ సలాం, చెవుగోని సత్యనారాయణ,బెల్లంకొండ స్వామి, భూపతి సైదులు, వేముల సోమయ్య,



మద్ది అరుణ, రజిత, డెంకల వెంకటమ్మ, పూర్వ విద్యార్థులు రావుల శంకర్, అదే నాగరాజు, అనుముల నాగరాజు,పాక మహేష్, బండారు మహేష్, నూతి నాగరాజు,చరణ్ తేజ, భాషబోయిన శంకర్,గౌర బీరప్ప, తాందారి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# మధ్యతరగతి ఎందుకు కొనలేకపోతున్నది?

## సంపాదకీయం...

**దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన మధ్యతరగతి నేడు కొనుగోలు తగ్గించుకుంటున్నది. గత అనేక దశాబ్దాలుగా ప్రభుత్వ విధాన నిర్ణయాలను తీవ్రంగా ప్రభావితం చేసిన ఈ వర్గం నేడు ఆ ప్రభుత్వాల విధానాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. పెరుగుతున్న ఖర్చులు-తరుగుతున్న ఆదాయాలతో ఆందోళన చెందుతున్నది. తమ గురించి, తమ పిల్లల భవిష్యత్ గురించి వేదనకు గురౌతున్నది. తమ దగ్గర వున్న కొద్దిపాటి డబ్బును ఖర్చు చేయడానికి భయపడుతున్నది. వీటన్నిటి ప్రభావం రియల్ ఎస్టేట్ వ్యాపారం, సరుకులు, వాహనాల కొనుగోలు రూపాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ తరగతితో శక్తికి మించి అప్పులు చేయించి లాభపడిన వ్యాపార సంస్థలు నేడు వ్యాపార లావాదేవీలు తగ్గిపోయాయని గగ్గోలు పెడుతున్నాయి. ఈ స్థితి నుండి తమను పాలకులు బయట వేస్తారనే విశ్వాసం కోల్పోయి, అతీతశక్తులను ఆరాధించడం పెరిగింది.**



గత మూడు దశాబ్దాల్లో ప్రపంచీకరణ విధానాలతో వేగంగా విస్తరించిన మధ్యతరగతి నేడు జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక, రాజకీయ పరిస్థితుల వల్ల తీవ్ర ఆందోళనకు గురౌతున్నది.ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ అంచనా ప్రకారం, రాబోయే పది సంవత్సరాల్లో మన దేశంలో మధ్యతరగతి కుటుంబాలు రెట్టింపు అవుతాయి. 2024లో 35 కోట్లుగా వున్న ఈ తరగతి 2034 నాటికి 69 కోట్లకు పెరుగుతుందని తెలిపింది. అందుకే దేశాభివృద్ధిలో ఈ తరగతి వినిమయం చాలా కీలకమవుతుంది. కార్పొరేట్ వ్యాపార సంస్థలు వీరిని ఆకర్షించి వ్యాపారాన్ని పెంచుకోవడానికి, ఊహల పల్లకిలో పెట్టి పాలకులు లాభపడడానికి, అసత్యాలు, అర్థసత్యాలతో సంచలనాత్మక ప్రసారాలతో రేటింగ్ పెంచుకోవడానికి మీడియా నిత్యం అనేక ప్రయత్నాలు చేస్తుంటుంది. తమ అభివృద్ధికి అమెరికా డాలర్లను కొలమానంగా భావించే కొద్దిమంది మధ్యతరగతి వారు తమ పిల్లల భవిష్యత్ గురించి నేడు ట్రంప్ విధానాలతో భయాందోళన చెందుతున్నారు. దేశంలో 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉద్యోగ భద్రత లేకపోవడం, ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం, ధరలు పెరగడంతో మధ్యతరగతి ఖర్చు చేయడానికి భయపడుతుంది. తమ ఆదాయంలో ఎక్కువ భాగం అప్పుల వడ్డీలు, ఇఎంఐ లు చెల్లించడానికే సరిపోయే స్థితికి చేరింది.

గత 25 సంవత్సరాల్లో వస్తువుల వాడకం, గృహ నిర్మాణం ద్వారా విస్తరించిన వినిమయ మార్కెట్ నేడు మందగించింది. ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ నిర్వహించిన సర్వే ప్రకారం దేశంలోని మొత్తం కుటుంబాల్లో 67 శాతం మంది వ్యక్తిగత రుణాలు తీసుకున్నారని, వీరిలో 53 శాతం మంది 30 ఏళ్ళ లోపు వారని తెలిపింది. ఇందులో అత్యధికులు ఐటి ఉద్యోగులు. వీరే నయా మధ్యతరగతివారు. రేపు లేదన్నట్లు ఖర్చు చేయగల ఖరీదైన వినిమయదారులు. రిజర్వ్‌బ్యాంకు రిపోర్టు ప్రకారం 2018లో మధ్యతరగతి వారు తమ ఆదాయంలో 30.4 శాతం అప్పుల చెల్లింపులకు ఖర్చు చేస్తుండగా, నేడు సుమారు 41 శాతం ఖర్చు చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున అప్పుల చెల్లింపులు వుండడంతో కొత్త సరుకులను కొనడం పట్ల ఆసక్తి చూపడంలేదు. దీని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థ మీద తీవ్రంగా ఉంది. తయారీ రంగం విస్తరించకపోవడం, కొత్త ఉపాధి అవకాశాలు తగ్గడం, మధ్యతరహా వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ లాంటి రంగాలు కష్టాల్లో కూరుకుపోయాయి.హిందుస్తాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా సంస్థలు పట్టణాల్లో కొనుగోలు తమ అంచనాల కంటే ఎక్కువగా తగ్గిందని ప్రకటించాయి. దేశంలో అతి పెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకీ పట్టణాల్లో తమ అమ్మకాలు 2 శాతం తగ్గాయని ప్రకటించింది. ఈ సంవత్సరం జనవరి నుండి, ద్విచక్ర వాహనాల అమ్మకాలు 9 శాతం తగ్గాయి. మోటార్ సైకిల్ అమ్మకాలు 13 శాతం, మోపెడ్ అమ్మకాలు 18 శాతం తగ్గాయి. నెస్లే ఇండియా ప్రతినిధి సురేష్ నారాయణన్ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో అమ్మకాలు మందగించడం వెనుక 'తగ్గుతున్న మధ్యతరగతి' ఒక ముఖ్య కారణంగా చెప్పారు. 'ఒకప్పుడు రెండంకెలుగా ఉన్న ఆహార, పానీయాల రంగంలో వృద్ధి ఇప్పుడు 1.5 నుండి 2 శాతానికి పడిపోయింది' అని ఆయన పేర్కొన్నారు. నెలకు రూ.40,000 నుండి రూ.55,000 వరకు సంపాదించే వారు ఒక్కొక్కరు 5-6 రకాల రుణాలు రూ.6 లక్షల నుండి రూ.30 లక్షల వరకు తీసుకుంటున్నట్లు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల నివేదిక తెలిపింది. వీరు పొందుతున్న ఆదాయంలో సుమారు 50 శాతం పైగా వడ్డీల చెల్లింపులకే సరిపోతుందట! దిగువ మధ్యతరగతి తమ దగ్గర వున్న బంగారాన్ని బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం పెరిగింది. ఈ తరహా రుణాలు 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే 71 శాతం పెరిగాయి. అంతకు ముందు సంవత్సరంలో 17 శాతం పెరిగాయి. మార్చి 2020లో అప్పుల్లో వున్న కుటుంబాలు దేశ జాతీయోత్పత్తిలో 35 శాతం వుండగా, జూన్ 2024 నాటికి 43 శాతానికి పెరిగాయని రిజర్వ్‌బ్యాంకు తెలిపింది. ఒకవైపు మధ్యతరగతి వాస్తవ పరిస్థితి దిగజారుతుంటే దేశ తలసరి ఆదాయం 2,841 డాలర్లు (సుమారు రూ. 2,52,000) కు చేరుకుందని, 2047 నాటికి రూ.15 లక్షలకు చేరుకుంటుందని ప్రధాని ఆర్థిక సలహాదారు నాగేశ్వరన్ ప్రకటిస్తున్నారు.స్వాతంత్ర్యానంతరం అనుసరించిన విధానాల ఫలితంగా దేశంలో 1900 సంస్థలను ప్రభుత్వ రంగం నిర్వహించింది. ఇందులో లక్షల మంది ఉద్యోగాలు పొందారు. రైల్వే, రోడ్లు, ఓడరేవులు, ఇనుము, ఉక్కు, అల్యూమినియం, రెవిన్యూ, రక్షణ, శాంతిభద్రతలు, విద్యా, వైద్యం, పోస్టల్, టెలికం లాంటి అనేక ప్రజా సర్వీసులు ఇలా అనేక రంగాలను ప్రభుత్వం నిర్వహించింది. వీటితో పాటు ప్రాజెక్టులు, మందులు, ఎరువుల పరిశ్రమలను ప్రభుత్వమే స్థాపించింది. బ్యాంకు, ఇన్సూరెన్స్‌లను జాతీయం చేసుకుంది. వీటన్నిటివల్ల స్థిరమైన వేతనాలు, చౌకగా విద్య, వైద్యం, రవాణా, గృహ వసతి లాంటి సదుపాయాలు పొందిన మధ్యతరగతి విస్తరించింది. వారి కొనుగోలుశక్తి పెరిగింది. ఇందుకు అవసరమైన సరుకులను ఉత్పత్తి చేయడం కాకుండా దిగుమతి చేసుకోవడంతో 1990 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో పడింది. దీనికి పరిష్కారం సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ విధానాలను ఆచరించడమేనని గత ముప్పై సంవత్సరాలుగా పాలకులు చెబుతూ వచ్చారు. నేడు మధ్యతరగతి ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు ఈ మూడు విధానాలే కారణం.1991 తర్వాత అనుసరించిన ఆర్థిక విధానాల వల్ల ఈ తరగతి వేగంగా విస్తరించింది. ఈ తరగతి అభివృద్ధిలో అప్పటి వరకు కీలక పాత్ర పోషించిన ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరిస్తూ, ప్రైవేటు రంగంలోని సర్వీసు రంగాల లాంటి వాటి ద్వారా అభివృద్ధి సాధించాలనుకోవడం ఇందులోని తీవ్ర వైరుధ్యం.

## రోడ్డు ప్రమాదంలో అక్కాచెల్లెళ్ల మృతి

### మలేషయాలో ఉన్న తండ్రిని రప్పించేలా కెటిఆర్ ఏర్పాట్లు

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :**

నిర్మల్ జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పెంబి మండలం లోతేర తండాకు చెందిన అక్కాచెల్లెళ్లు బాణావత్ మంజుల, బాణావత్ అశ్వినీలు శుక్రవారం ఎంసెట్ పరీక్ష రాసి తిరిగే సమయంలో ఆర్మూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా విషాదాన్ని మిగిల్చగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. బాధిత కుటుంబానికి పూర్తి మద్దతుగా నిలుస్తామని భరోసా ఇచ్చిన కేటీఆర్, మృతుల తండ్రి బాణావత్ రెడ్డి ఉపాధి నిమిత్తం మలేషియాలో ఉండటాన్ని గమనించి, వెంటనే ఆయనను తెలంగాణకు తీసుకురావడానికి అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. కేటీఆర్ ఆదేశాల మేరకు ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి అర్ధరాత్రి దాకా వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతుల మేనమామ కుటుంబానికి అండగా నిలిచి, వైద్యులు, అధికారులు, పోలీసులతో సమన్వయం చేసి మరణాంతర ప్రక్రియను వేగవంతం చేశారు. అనంతరం మృతదేహాలను అంబులెన్స్ ద్వారా స్వగ్రామం లోతేర తండాకు తరలించి, అంత్యక్రియలకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ.. చిన్నవయసులోనే ప్రాణాలు కోల్పోయిన మంజుల, అశ్వినీలు భవిష్యత్తులో ఎంతో సాధించగలిగే విద్యార్థినులు అని, వారి మృతి తీరనిగాయమన్నారు. విదేశాల్లో ఉన్న తండ్రిని వెంటనే రావాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో కేటీఆర్ తక్షణ చర్యలు చేపట్టారని తెలిపారు.

## హరిరామ్ ఆస్తులపూ ఎసిబి ఆరా

### హరిరామ్ వెనక ఉన్న వారి కూపీలాగే యత్నం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఈఎన్సి హరిరామ్ ఏసీబి కస్టడి కొనసాగుతోంది. ఇప్పటికే హరిరామ్ ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఈఎన్సీ హరిరామ్ ను ఐదు రోజుల పాటు కస్టడీకి అనుమతిచ్చింది కోర్టు. శుక్రవారం హరిరామ్ ను చంచల్‌గూడ జైలు నుంచి ఏసీబి కస్టడులోకి తీసుకుంది. ఏసీబీ ప్రధాన కార్యాలయంలో హరిరామ్ ఆస్తులపై ఏసీబీ ఆరా తీస్తోంది. ప్రభుత్వ లెక్కల ప్రకారం 13 కోట్ల రూపాయల ఆస్తులను గుర్తించింది ఏసీబి. బహిరంగ మార్కెట్ వీటి విలువ పదిరెట్లు-. వంద కోట్లకు పైగా హరిరామ్ ఆస్తులను గుర్తించింది ఏసీబి. మంగళవారం వరకు హరిరామ్ ను ఏసీబి విచారించనున్నది. కస్టడీలో భాగంగా హరి రామ్ కు చెందిన లాకర్లను ఓపెన్ చేయనున్నది ఏసీబి. లాకర్లు ఓపెన్ చేస్తే హరీ రామ్ ఆస్తుల విలువ పెరిగే అవకాశం ఉందంటున్నారు అధికారులు. ఇంత భారీ స్థాయిలో ఆస్తులను కూడా పెట్టిన హరిరామ్ వెనకాల ఉన్నది ఎవరు అన్న కోణంలోనూ విచారిస్తోంది ఏసీబీ. హరి రామ్ ఇంట్లో సోదాల సమయంలో స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్ల వివరాలు సేకరిస్తోంది. స్వాధీనం చేసుకున్న డాక్యుమెంట్ల పై ఉన్న పేర్లు, వారితో ఉన్న సంబంధాలు పై ఆరా తీస్తున్నారు అధికారులు. హరిరామ్ కు పలువురు బినామీలు ఉన్నట్లు-గా గుర్తించారు. బ్యాంకు అకౌంట్లు-, డాక్యుమెంట్ల, బినామీలతో ఉన్న ఆస్తులు వివరాలను రాబట్టనున్నారు.

## జైలులో వల్లభనేనికి అస్వస్థత

### ఆస్పత్రికి తరలించిన అధికారులు

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నేత వల్లభనేని వంశీ మోహన్ అస్వస్థతకు గురయ్యారు.. వెంటనే విజయవాడ సబ్ జైలు నుంచి విజయవాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు జైలు అధికారులు.. బ్యాక్ పెయిన్, వాళ్లు వాయటంతో ఇబ్బంది పడుతోన్న వంశీని.. ఆస్పత్రికి తీసుకెళ్లారు

## తొలిసారి వచ్చినప్పుడు మట్టి, నీరు

### మలిసారి చాక్లెట్ ఇచ్చి చేతులు దులుపుకున్న మోడీ

### ప్రధాని పర్యటనపై మాజీమంత్రి కారుమూరి ఎద్దేవా

**భీమవరం అక్షిత ప్రతినిధి :**

ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పర్యటనపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు సెటైర్లు వేశారు.. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ప్రధాని మోడీ అమరావతికి వచ్చారని గుర్తుచేశారు.. అయితే తొలుత అమరావతి శంకుస్థాపనకు తొలిసారి వచ్చినప్పుడు నీరు - మట్టి తీసుకొచ్చారు.. ఈసారి ఏదో ఇస్తారని ఆశించాం.. కానీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్‌కి చాక్లెట్ ఇచ్చారని ఎద్దేవా చేశారు. ఇక, సివిల్ స్లపై మినిస్టర్ నాదెండ్ల మనోహర్.. రైతు దగ్గర నుంచి ప్రతి ధాన్యం గింజ కూడా కొనాలని డిమాండ్ చేశారు కారుమూరి.. అలా కొనని పక్షంలో రైతులు వెంట ఉండి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.. రైతులకు చిరిగిపోయిన సంచులు ఇచ్చి ఏం చేద్దాం అనుకుంటున్నారో చెప్పండి.. చిరిగిపోయిన సంచలిచ్చి రైతులకు ఏమి చేస్తారు అని మండిపడ్డారు మాజీ మంత్రి కారుమూరు నాగేశ్వరావు.. కాగా, అమరావతిలో ఏర్పాటు- చేసిన సభలో ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కి ప్రధాని మోడీల మధ్య ఓ ఆసక్తికర సన్నివేశం చోటు- చేసుకున్న విషయం విదితమే.. సభా వేదికపై ముఖ్య నేతలందరూ కూర్చొని ఉండగా.. ప్రధాని మోడీ.. ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ ను దగ్గరకు పిలవడంతో.. పవన్ హడావిడిగా ఆయన దగ్గరికి వెళ్లారు.. తర్వాత ప్రధాని తన వద్ద ఉన్న చాక్లెట్ ను తీసి పవన్ కల్యాణ్‌కు ఇవ్వడంతో వేదికపై ఉన్న వారితో పాటు, సభ ప్రాంగణంలో ఉన్న వారి మధ్య నవ్వులు పూసాయి.. చాక్లెట్ ఇచ్చిన తర్వాత.. మొదట ప్రధాని, సీఎం చంద్రబాబు నవ్వారు. ఆ తర్వాత పవన్ కల్యాణ్ కూడా చేతిలో ఉన్న చాక్లెట్ ను చూసి వారితో కలిసి నవ్వేశారు. ఆ వీడియో కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న విషయం విదితమే..

## మద్దతు ధరలు లేక రోడ్డెక్కుతున్న అన్నదాతలు

### రైతుల ఆందోళనలను పట్టించుకోని చంద్రబాబు

### ఎక్స్ వేదికగా వైఎస్ జగన్ విమర్శలు

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో కనీస మద్దతు ధరలు లభించక రైతులు రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నా వారి గోడును సీఎం చంద్రబాబు పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. కనీస మద్దతు ధరలు లభించక, పెట్టిన పెట్టు-బడులూ రాక రైతులు అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్నారు.. మీరు, మీ మంత్రులు, అధికార యంత్రాంగం కనీసం వారివైపు కన్నెత్తి కూడా చూడకపోవడం ధర్మమేనా? అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఇక, మిరప, పత్తి, జొన్న, కందులు, మినుములు, పెసలు, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరు శేనగ, టమోటా, అరటి, చీని, పొగాకు ఇలా ఏ పంట చూసినా కనీస మద్దతు ధరలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. చొరవ చూపి, మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్న కనీస బాధ్యతను విస్మరించారని మండిపడ్డారు. పైగా డ్రామాలతో ఆ రైతులను నిలువునా మోసం చేస్తున్నారు.. ఇది న్యాయమేనా? అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, మిర్చి విషయంలో కూడా
చంద్రబాబు రైతులను నమ్మించి మోసం చేశారని మాజీ ముఖ్యమంత్రి జగన్ పేర్కొన్నారు. మిర్చి కొనుగోలు అంశం కేంద్రం పరిధిలో లేకపోయినా, నాఫెడ్ కొనుగోలు చేస్తుందని మొదట నమ్మబలికారు.. క్వింటాకు రూ.11,781కు కొంటామని చెప్పి, ఒక్కపైసా కూడా ఖర్చు పెట్టకుండా రైతన్నలను మభ్యపెట్టారని తెలిపారు. అన్నం పెట్టే రైతులకు కూటమి ప్రభుత్వం సున్నం రాసిందన్నారు. మా హయాంలో ధరల స్థిరీకరణ నిధి కింద రూ.3 వేల కోట్లు- పెట్టి, ఐదేళ్లలో రూ.7, 796 కోట్లు- ఖర్చు చేశాం.. చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని కనీస మద్దతు ధరల జాబితాలో లేని పొగాకు సహా అనేక పంటల రైతులను ఆదుకున్నామన్నారు. మీరు కొత్తగా ఏం చేయకపోయినా, కనీసం మా విధానాన్ని కొనసాగించి ఉంటే రైతులకు ఊరట లభించేది కదా?.. పైగా ఈ ఏడాది బడ్జెట్లో రూ.300 కోట్లు- కేటాయించడం దారుణమని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. అయితే, ధాన్యం, కోకో, పొగాకు, ఆక్వా రైతులు ఆయా జిల్లాల్లో ఆందోళనలు చేస్తుంటే.. ఇప్పటికీ రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్లు-గా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. జనాభాలో 60 శాతం మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేయడం వల్ల అది తీవ్ర సంక్షోభానికి దారి తీస్తే, లక్షల మంది ఉపాధికి గండిపడితే దానికి బాధ్యత ఎవరు తీసుకుంటారు? అని ప్రశ్నించారు. కాగా, వెంటనే కూటమి ప్రభుత్వం తరపున మార్కెట్లో జోక్యం చేసుకోవాలన్నారు. కనీస ధరలు లభించని పంటల విషయంలో ప్రభుత్వమే జోక్యం చేసుకుని, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని జగన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు.

## అమరావతికి శ్రీకారం శుభశూచకం

### మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు

**విజయనగరం అక్షిత ప్రతినిధి :**

వేల కోట్లతో అమరావతి రాజధాని నిర్మాణానికి నాంది పలకడం శుభ పరిణామం జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు అన్నారు. జిల్లాలో పర్యటించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం విడిపోయి పదేళ్లు అయినా రాజధాని విషయంలో వెనకబడి ఉన్నామని అన్నారు. గత పాలకులు రాజధానిని నిర్వీర్యం చేశారు.. ముందు చూపుతో అమరావతి అభివృద్ధికి భారీ ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. రాజధానితో పాటు- ప్రతి జిల్లా అభివృద్ధి కోసం పని చేస్తున్నాం.. రాష్ట్రంలో పరిపాలన సెంట్రలైజ్ చేస్తున్నామని మంత్రి శ్రీనివాసరావు తెలిపారు. ఇక, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమంను రెండు కళ్లలా చూస్తున్నారు అని మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు చెప్పుకొచ్చారు. ఇప్పటికే 11 ఎమ్ ఎస్ ఎం ఈ పార్కులు ప్రారంభించాం.. మరో 39 పార్కులు పనులకు నిధులు సిద్ధం చేశాం.. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని తేల్చి చెప్పారు.

## అమరావతిని భ్రమరావతి చేసిన బాబు

**గుంటూరు, అక్షిత ప్రతినిధి :**

అమరావతి పునః ప్రారంభ సభలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అసత్యాలు చెప్పారని మాజీ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. అమరావతి ఒక అంతులేని కథ.. అమరావతి నిర్మించడంలో చంద్రబాబు అట్టర్ ఫ్లాప్ అయ్యారు అని మండిపడ్డారు. అమరావతి కోసం గత చంద్రబాబు ప్రభుత్వంలో 41 వేల కోట్లకు పైగా టెండర్లు పిలిచి 5500 కోట్లు ఖర్చు చేశారు.. గత ఐదు సంవత్సరాల చంద్రబాబు పాలనలో అమరావతి భ్రమరావతి అయింది.. అందుకే చంద్రబాబును చిత్తుచిత్తుగా ఓడించారు అని ఆయన తెలిపారు. 10 సంవత్సరాలు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా విభజన చట్టంలో అవకాశం కల్పించారు.. ఆర్థిక వనరులు ఉన్నాయా అని ప్రశ్నించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



## హైదరాబాద్‌కి ఇంకా ఛాన్స్ ఉందా?

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్ 2025లో సన్ రైజర్స్ హైదరాబాద్ 7వ ఓటమిని మూటగట్టుకుంది. తాజాగా గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచులోనూ ఓడిపోయి..ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టం చేసుకుంది. ప్లే ఆఫ్స్ రేస్ నుంచి ఇప్పటికే చెన్నై, రాజస్థాన్ ఔటయ్యాయి. అయితే ఈ రేసులో సన్ రైజర్స్ వెనకంజలో ఉన్నప్పటికీ ఆరెంజ్ ఆర్మీ జర్నీ ఇంకా క్లోజ్ అవ్వలేదు. ఇప్పటికీ టాప్ 4లోనే నిలించేందుకు సన్ రైజర్స్ కు ఛాన్స్ ఉంది. ఎలాగో చూద్దాం. ఈ సీజన్ లో సన్ రైజర్స్ ఇప్పటి వరకు 10 మ్యాచులు ఆడింది. ఇందులో మూడు మ్యాచుల్లో నెగ్గింది. 7 మ్యాచులు ఓడిపోయింది. ప్రస్తుతం ఆరెంజ్ ఆర్మీ 6 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలో కొనసాగుతోంది. దీంతో సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ కు చేరడం ఎలాగోనని అభిమానులు లెక్కలేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఆర్ హెచ్ టాప్ 4లో నిలిచేందుకు 8 నుంచి 10శాతం అవకాశం ఉంది. సన్ రైజర్స్ ఈ సీజన్ లో ఇంకా 4 మ్యాచులు ఆడాల్సి ఉంది. టాప్ 4లో నిలవాలంటే ఇకపై అన్ని మ్యాచుల్లో కచ్చితంగా విజయం సాధించాల్సి ఉంది. అప్పుడే 7 విజయాలు 14 పాయింట్లతో టాప్ 4 రేసులో ఉంటుంది. గతంలో చాలా సార్లు 14 పాయింట్లతో పలు జట్లు ప్లే ఆఫ్స్ కు అర్హత సాధించాయి. ఈ లెక్కన ఈసారి సన్ రైజర్స్ కూడా ఆ విధంగానే టాప్ లో నిలిచే అవకాశం ఉంది. అయితే సన్ రైజర్స్ నెట్ రన్ రేట్ ఘోరంగా ఉంది. అందుకే హైదరాబాద్ కు భారీ విజయాలు అవసరం ఉన్నాయి. మూడు కంటే ఎక్కువ జట్లు 14కు మించి ఎక్కువ పాయింట్లను సంపాదించకూడదు. అప్పుడే సన్ రైజర్స్ 14 పాయింట్లతో టాప్ 4లో ఉంటుంది. ఇక్కడ నెట్ రన్ రేట్ అత్యంత కీలకం. రన్ రేట్ మెరుగ్గా లేనట్లయితే అసాధ్యం. ఈ లెక్కన హైదరాబాద్ ఇతర జట్ల ఫలితాలపైనా ఆధారపడాల్సింది. ముఖ్యంగా ముంబై, ఆర్సీబీ , గుజరాత్, పంజాబ్ తదుపరి మ్యాచ్ ల ఫలితాలు సన్ రైజర్స్ క్వాలిఫైయింగ్ అవకాశాలపై ప్రభావం చూపుతాయి. హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్ లు ఢిల్లీ, కోల్ కతా, ఆర్సీబీ, లఖ్ నవూ జట్లతో తలపడాల్సి ఉంటుంది. ఇందులో ఒక్క మ్యాచులో ఓడినా సన్ రైజర్స్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. గత ఏడాది ఆర్సీబీ ఒక్క శాతం అవకాశంను కూడా వదలకుండా పోరాడి టాప్ 4లోకి దూసుకువచ్చింది.

# వైభవ్ విషయంలో ఫ్యాన్స్ కాస్త ఓపికగా ఉండాలి

### టీమ్‌ఇండియాకు ఆడాలని తొందరపెట్టవద్దు మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్

**అక్షిత ప్రతినిధి :**

వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్?లో తాను ఆడిన మూడో మ్యాచ్?లోనే సెంచరీ బాది అందరి దృష్టి తన వైపునకు తిప్పుకున్నాడు. ఇటీవల గుజరాత్?తో జరిగిన మ్యాచ్?లో 35 బంతుల్లోనే శతకం బాది ఔరా అనిపించాడు. పర్ఫెక్ట్ టైమింగ్?తో కూడిన బ్యాటింగ్, క్రీజులో అతడి కాన్ఫిడెంట్ చూసి ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఈ క్రమంలోనే టీమ్ఇండియా సీనియర్ జట్టు ఎంపిక చేయడంలో వైభవ్? పేరును పరిశీలించాలని డిమాండ్లు వినిపించాయి.అయితే ఈ వ్యవహారంపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ స్పందించాడు. అతడి విషయంలో ఫ్యాన్స్ కాస్త ఓపికగా ఉండాలని అన్నాడు. అప్పుడే టీమ్ఇండియాకు ఆడాలని తొందరపెట్టవద్దని పేర్కొన్నాడు. ఇటీవల ఓ స్పోర్ట్స్ ఛానెల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వైభవ్ కెరీర్?పై గావస్కర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అతడు టీమ్ఇండియాకు ఆడాలని కోరుకుంటున్నట్లు నెటిజన్లకు తన స్టైల్?లో అర్థం అయ్యేలా వివరించాడు.'వైభవ్ విషయంలో మనమంతా కాస్త ఓపిగ్గా ఉండాలి. ఏ క్రీడలోనైనా కొత్తగా వచ్చిన ప్లేయర్? గురించి ప్రత్యర్థులకు ఎక్కువగా తెలియదు. అందుకే అతడు మరో సీజన్ ఆడడం ముఖ్యం. అప్పుడే కాస్త గుర్తింపు లభిస్తుంది. ఇక ఓ సీజన్?లో రాణించిన ప్లేయర్లపై ప్రత్యర్థులు వచ్చే సీజన్?లో ప్రత్యేక దృష్టి పెడతారు. వాళ్ల ఆటపై అవగాహన వస్తుంది. ఈ క్రమంలోనే ఆయా ప్లేయర్లకు ఓ వ్యూహంతో బంతులేస్తారు''ఓ సీజన్?లో రాణించిన ఆటగాళ్లు, నెక్స్? సీజన్?లో విఫలమవడానికి ఇదే కారణం. అందుకే వైభవ్ ఇంకో సీజన్? ఆడాలి. వచ్చే సీజన్?లో దాదాపు అన్ని మ్యాచ్?లు ఆడే అవకాశం కూడా అతడికి ఉంటుంది. ఈ మధ్యలో దేశవాళీ క్రికెట్?లోనూ ఆడతాడు. అందుకే నెక్స్ ఐపీఎల్ సీజన్ ముగిసేదాకా వేచి చూద్దాం' అని గావస్కర్ అన్నాడు.కాగా, ప్రస్తుత ఐపీఎల్?లో వైభవ్ ఇప్పటిదాకా నాలుగు మ్యాచ్?లు ఆడాడు. ఇందులో 209.72 స్ట్రైక్ రేట్?తో 151 పరుగులు చేశాడు. ఇక గతేడాది జరిగిన మెగా వేలంలో వైభవ్?ను రాజస్థాన్ రాయల్స్ రూ.1.10 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ సీజన్?లోనే ఐపీఎల్?లో అరంగేట్రం చేసిన అతిపిన్న వయస్కుడిగా రికార్డ్ కొట్టాడు.








www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## అమెరికాలో మేడ్ ఇన్ ఇండియా ఐఫోన్లు

### యాపిల్ సీఈవో టిమ్ కుక్ వెల్లడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

అమెరికాలో అమ్ముడుకానున్న ఐఫోన్లలో భారత్‌లో తయారైనవే అత్యధికంగా ఉండనున్నాయని యాపిల్ సీఈవో టిమ్ కుక్ వెల్లడించారు. వరుసగా ఏడో త్రైమాసికంలోనూ చైనాలో ఐఫోన్ల అమ్మకాలు తగ్గుముఖం పట్టడంతో సంస్థ ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించింది. ఒకవైపు ప్రతీకార సుంకాలు విధిస్తుండటంతో భారత్‌లో తయారవుతున్న ఐఫోన్లను భారీగా దిగుమతి చేసుకోవాలని చూస్తున్నది సంస్థ. జూన్ త్రైమాసికం నాటికి యూఎస్‌లో అమ్ముడుకానున్న అత్యధిక ఐఫోన్లలో భారత్ నుంచి దిగుమతి చేసుకునేవే ఉండనున్నాయని, అలాగే వియత్నాం నుంచి ఐప్యాడ్, మ్యాక్, యాపిల్ వాచెస్, ఎయిర్‌ప్యాడ్స్ ఉండనున్నాయని చెప్పారు. 2024లో అమెరికాలో 75.9 మిలియన్ల ఐఫోన్లు అమ్ముడయ్యాయి. ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌కు భారత్ నుంచి అత్యధికంగా ఐఫోన్లు ఎగుమతి అవుతున్నాయని, ఫిబ్రవరితో ముగిసిన మూడు నెలలకాలంలో ఎగుమతులు 82 శాతం పెరిగాయని, ఇదే క్రమంలో మార్చి నాటికి 97.6 శాతానికి చేరుకున్నాయని ఎస్అండ్‌పీ గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ తన నివేదికలో వెల్లడించింది. మార్చితో ముగిసిన రెండో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 90.75 బిలియన్ డాలర్ల నుంచి 95.35 బిలియన్ డాలర్లకు చేరుకున్నది.

# చెలరేగిన గుజరాత్ టాప్ ఆర్డర్?









శక్రవారం ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఐపీఎల్? మ్యాచ్?లో సన్?రైజర్స్? హైదరాబాద్?పై గుజరాత్ టైటాన్స్ 38 పరుగుల తేడాతో? విజయం సాధించింది. 225 పరుగుల లక్ష్యంతో ఛేజింగ్ మొదలుపెట్టిన సన్?రైజర్స్ హైదరాబాద్ మొదట్లో బాగానే ఆడినప్పటికి, మధ్యలో పరుగులు రాబట్టలేక ఇబ్బంది పడింది. దీనితో చివర్లో మెరుపులు మెరిపించినప్పటికీ ఓటమి పాలైంది. సన్?రైజర్స్? హైదరాబాద్?కు ఇది ఏడో ఓటమి.మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్? టైటాన్స్? నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 224 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ టాప్-3 బ్యాటర్లు చెలరేగి ఆడారు.శుభ్‌మన్ గిల్ (76బీ 38 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు), బట్లర్ (64బీ 37 బంతుల్లో 60 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలు సాధించారు. సాయి సుదర్శన్ (48బీ 23 బంతుల్లో 9 ఫోర్లు) త్రుటిలో అర్ధ శతకం మిస్ అయ్యింది. కాగా సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో జయ్‌దేవ్ ఉనద్కత్ చివరి ఓవర్‌లో 3 వికెట్లు పడగొట్టాడు. కమిన్స్, జీషాన్ అన్సారీ ఒక్కో వికెట్ సాధించారు. తాజా గెలుపుతో గుజరాత్ టైటాన్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం కైవసం చేసుకునే అవకాశం ఉంది.తరువాత బరిలోకి దిగిన హైదరాబాద్ 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 186 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (74బీ 41 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లు) చెలరేగి ఆడాడు. కానీ మిగతావారు విఫలం కావడంతో ఆ జట్టు ఓటమిని కొనితెచ్చుకుంది. క్లాసెన్ (23బీ 18 బంతుల్లో 1 ఫోర్లు, ఒక సిక్స్), నితీశ్ కుమార్ రెడ్డి (21లిబీ 10 బంతుల్లో 1 ఫోర్లు, 2 సిక్స్‌లు), ప్యాట్ కమిన్స్ (19లిబీ 10 బంతుల్లో 1 ఫోర్లు, ఒక సిక్స్) తమ వంతుగా పరుగులు చేశారు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ 2, సిరాజ్ 2, ఇషాంత్ శర్మ, కొయిట్జీ చెరో వికెట్ తీశారు. 10 మ్యాచ్‌లు ఆడిన సన్?రైజర్స్? హైదరాబాద్?కు ఇది ఏడో ఓటమి. దీంతో హైదరాబాద్ ప్లే ఆఫ్స్ అవకాశాలు బాగా సంక్లిష్టం అయ్యాయి. మరోవైపు గుజరాత్ 10 మ్యాచ్‌ల్లో 7 విజయాలతో పాయింట్ల పట్టికలో రెండో స్థానానికి దూసుకెళ్లింది.



# ఆసియా కప్ టోర్నీ నిర్వహణ ప్రశ్నార్థకం?






మ్యూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి వల్ల భారత్- పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలపై ఎఫెక్ట్? పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది జరగాల్సిన 2025 ఆసియా కప్ టోర్నమెంట్?లో భారత్ పాల్గొనడంపై గందరగోళం నెలకొంది. ఒకవేళ భారత్ లేకపోతే టోర్నీకి ఆదరణే ఉండదు. స్పాన్సర్లు కూడా ఆసక్తి కనబర్చరు. అందుకే ప్రస్తుత పరిస్థితుల కారణంగా టోర్నీ వాయిదా పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది.'ఆసియా కప్? సెప్టెంబర్?లో జరగనుంది. ఈసారి టోర్నీకి ఆతిథ్య హక్కులు భారత్ వద్దే ఉన్నాయి. కానీ, టోర్నీని యూఏఈ లేదా శ్రీలంక వేదికగా నిర్వహించే ఛాన్స్ ఉంది. షెడ్యూల్ కూడా ప్రకటించాల్సి ఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల కారణంగా ఆసియా కప్ వాయిదా పడే అవకాశం ఉంది. భారత్- పాకిస్థాన్ మధ్య ఇప్పుడు సంబంధాలు సరిగ్గా లేవు. ఇలాంటి పరిస్థితుల్లో టోర్నీ నిర్వహించే అవకాశాలు చాలా తక్కువ' అని క్రికెట్ వర్గాలు తెలిపాయి. గతంలో ఎప్పుడూ లేనట్లుగా ఈసారి గ్రాండ్?గా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నారు. టోర్నీలో 8 జట్లు టీ20 ఫార్మాట్?లో తలపడేలా ప్లాన్ చేశారు. కొత్తగా ఒమన్, హాంగ్ కాంగ్ ఆసియా కప్?లో ఆడనున్నాయి. భారత్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, హాంగ్?కాంగ్ జట్లు పోటీ పడనున్నాయి. 8 జట్లను రెండు గ్రూపులుగా విభజించి మ్యాచ్?లు నిర్వహించేలా ప్లాన్ చేశారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల వల్ల టోర్నీ నిర్వహణే ప్రశ్నార్థకంగా మారింది.భారత సీనియర్ పురుషుల జట్టు ఆగస్టులో బంగ్లాదేశ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ టూర్?లో బంగ్లాతో మూడు వన్డే, మూడు టీ20లు ఆడాల్సి ఉంది. అయితే బంగ్లాదేశ్ పర్యటనకు కూడా భారత్ వెళ్లే అవకాశం తక్కువేనని తెలుస్తోంది. ఐసీసీ క్యాలెండర్ ఇయర్‌లో బంగ్లాదేశ్‌తో సిరీస్? ఆడేందుకు వీలు ఉంది. కానీ, ఇది కొనసాగే అవకాశాలు కనిపించడం లేదు. భారత్‌కు సంబంధించిన రాష్ట్రాలపై ఆ దేశ నేత చేసిన కామెంట్స్? దీనికి కారణం' అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి.కాగా, ఇరు దేశాల మధ్య భద్రతా కారణాల వల్ల గతంలోనే భారత్- పాక్ ద్వైపాక్షిక సిరీస్?లు రద్దయ్యాయి. ఈ రెండు జట్లు ప్రస్తుతం ఐసీసీ టోర్నీల్లోనే తలపడుతున్నాయి. అయితే ఈ విషయంలోనూ ఐసీసీ దృష్టిపెట్టాలని రీసెంట్?గా బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా పేర్కొన్నారు. మరోవైపు పాక్?తో పూర్తిగా క్రికెట్ సంబంధాలు తెంచుకోవాలని పలువురు మాజీలు అభిప్రాయపడ్డారు.

# బౌలింగ్ వేస్తే రెండు వికెట్ రెండు ముక్కలైంది




14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ మాయాజాలాన్ని ప్రపంచం మొత్తం చూసి ఆశ్చర్యపోయింది. మొదటి బంతికి సిక్స్ అయినా లేదా 35 బంతుల్లో సెంచరీ అయినా వైభవ్ బ్యాటింగ్‌లో పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు. కానీ ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ మరో టాలెంట్ వెలుగులోకి వచ్చింది. రాజస్థాన్ తరఫున బ్యాటింగ్‌లోనే కాకుండా బౌలింగ్‌లో కూడా సత్తా చాటగల సామర్థ్యం వైభవ్ సూర్యవంశీకి ఉంది. రాజస్థాన్ రాయల్స్ వైభవ్ బౌలింగ్ వేసిన వీడియోను షేర్ చేసింది. ఈ వీడియోలో వైభవ్ సూర్యవంశీ స్పిన్ బౌలింగ్ చేస్తున్నట్లు కనిపించింది. నెట్స్‌లో బౌలింగ్ చేస్తున్నప్పుడు వైభవ్ సూర్యవంశీ తన స్పిన్‌తో మాయాజాలం చేశాడు. ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిజానికి ఆ వీడియోలో వైభవ్ సూర్యవంశీ తన బౌలింగ్‌తో బ్యాటర్‌ను తీవ్రంగా ఇబ్బందిపెట్టాడు. వైభవ్ ఆ బ్యాటర్‌ను ఔట్ చేశాడు. ఇక్కడివరకు అంతా బాగానే ఉంది కానీ వైభవ్ సూర్యవంశీ తన బంతితో వికెట్‌ను రెండు ముక్కలు చేశాడు. వైభవ్ సూర్యవంశీ లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. తన తొలి మ్యాచ్‌లోనే వైభవ్ శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో సిక్స్ కొట్టి ఖాతా తెరిచాడు. మొదటి మ్యాచ్‌లో తుఫాను శైలిని ప్రదర్శించిన అనంతరం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ నిజమైన భీకర రూపం కనిపించింది. ఈ మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు.గుజరాత్ టైటాన్స్‌పై కేవలం 35 బంతుల్లోనే సెంచరీ చేసి వైభవ్ సూర్యవంశీ చరిత్ర సృష్టించాడు. ఈ మ్యాచ్‌లో వైభవ్ 38 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఈ విధంగా వైభవ్ ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన భారత బ్యాటర్‌గా కూడా నిలిచాడు. ఈ విషయంలో వైభవ్ సూర్యవంశీ భారత ఆటగాడు యూసుఫ్ పఠాన్ రికార్డును బద్దలు కొట్టాడు. అయితే తన మూడో మ్యాచ్‌లో వైభవ్ సూర్యవంశీ ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. ఖాతా తెరవకుండానే కేవలం 2 బంతుల్లోనే ఔటయ్యాడు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# తెరపై మ్యాజిక్‌నే ఇష్టపడుతున్నారు!

'వేవ్స్' సమ్మిట్‌లో పాల్గొన్న అగ్ర నటుడు నాగార్జున అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 'తెలంగాణ పెవిలియన్' స్టాల్‌ను ఆవిష్కరించారు. ఇందులో రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆడియో, విజువల్ రంగం గురించి, విజువల్ మీడియా మరియు కంటెంట్ క్రియేషన్‌లో హైదరాబాద్ ఓ శక్తివంతమైన కేంద్రంగా ఆవిర్భవించిన వైనాన్ని, వివిధ సినీ స్టూడియోల సమాచారాన్ని పొందుపరిచారు. ఈ సందర్భంగా మాట్లాడిన నాగార్జున సమకాలీన సినిమాల గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. నేటితరం ప్రేక్షకులు హీరోలను లార్జర్ దేన్ లైఫ్ రోల్స్‌లో చూడటానికి ఇష్టపడుతున్నారని, బాహుబలి, పుష్పరాజ్..రాఖీ (కేజీఎఫ్) సినిమాల భారీ విజయానికి అదే కారణమని చెప్పారు. 'మెజారిటీ ప్రేక్షకులు ఒత్తిడి పోగొట్టుకునేందుకు సినిమాలకు వస్తున్నారు. వారు నిజ జీవితానికి భిన్నంగా తెరపై జరిగే మ్యాజిక్‌ను చూసేందుకే ఎక్కువగా ఆసక్తిని చూపిస్తున్నారు. నేనూ అలాంటి సినిమాలనే ఇష్టపడతా. అయితే కేవలం హీరోల ఎలివేషన్స్‌తోనే అలాంటి సినిమాలు ఆడటం లేదు. వాటిలో బలమైన ఎమోషన్స్ కూడా ఉంటున్నాయి' అని నాగార్జున అన్నారు. ఆదివారం వరకు జరిగే వేవ్స్ సమ్మిట్‌లో పలువురు సినీ ప్రముఖులు పాల్గొంటున్నారు. శుక్రవారం అమీర్‌ఖాన్, కరీనాకపూర్, విజయ్ దేవరకొండ తదితరులు పాల్గొన్నారు.



# దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఉత్తమ చిత్రంగా 'క'

నటుడు కిరణ్ అబ్బవరం నటించిన 'క' చిత్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే 15వ 'దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ ఫెస్టివల్'లో ఉత్తమ చిత్రంగా ఎంపికైంది. ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా తెలియజేస్తూ ఈ సినిమా టీమ్ ఆనందం వ్యక్తం చేశారు. నూతన దర్శకులు సుజిత్, సందీప్ దర్శకత్వంలో చింతా గోపాలకృష్ణరెడ్డి నిర్మించిన ఈ చిత్రం గత ఏడాది విడుదలై అఖండ విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. నయన్ సారిక, తన్వీ రామ్ ఇందులో కథానాయికలు. కర్మసిద్ధాంతం నేపథ్యంలో సాగే ఫాంటసీ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రం వాణిజ్యపరంగా విజయాన్ని సాధించడంతోపాటు విమర్శకుల ప్రశంసలందుకుంది.



# ఇప్పుడు అందరి సలహాలు వింటున్నా!

ముంబయిలో జరుగుతున్న వేవ్స్ (ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్) సదస్సులో పాల్గొన్న అగ్ర నటుడు అల్లు అర్జున్ తన కెరీర్‌తో పాటు పలు వ్యక్తిగత అంశాలపై ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. డీజే, నా పేరు సూర్య చిత్రాలు పరాజయం పాలవ్వడంతో దాదాపు ఏడాదిన్నర పాటు సినిమాలకు దూరంగా ఉన్నారు అల్లు అర్జున్. ఈ చిత్రాల విడుదలకు ముందు తాను ఎవరి సలహాలు పాటించలేదని, జీవితం పట్ల ఉదాసీన వైఖరితో ఉన్నానని బన్నీ తెలిపారు. "నా పేరు సూర్య' రిలీజ్‌కు ముందు నా శ్రేయోభిలాషులు కొందరు కెరీర్ విషయంలో మంచి సూచనలు చేశారు. నేను పట్టించుకోలేదు. అంతా నేను అనుకున్నట్లే జరుగుతుందనుకున్నా. కానీ సినిమా ఫెయిల్యూర్ తర్వాత ఆరు నెలల బ్రేక్ తీసుకోవాలనుకున్నా. అది కాస్త 15 నెలలు అయింది. ఆ టైమ్‌లో నేను ఆత్మవిమర్శ చేసుకున్నా. ఇతరుల సలహాలు తీసుకోవడంలో తప్పులేదనిపించింది.





# 'స్పిరిట్'లో ప్రభాస్ జోడీగా?

ప్రభాస్ 'స్పిరిట్' సినిమాలో కథానాయిక ఎవరనేది సస్పెన్స్‌గా మారింది. రోజుకో పేరు తెరపైకొస్తున్నది. మృణాల్ ఠాకూర్ ఈ సినిమాలో భాగం కానుందని ఇటీవలకాలంలో ప్రచారం జరిగింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఈ చిత్రంలో దీపికా పడుకోన్ నాయికగా నటించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ మధ్యే ఆమె ఈ సినిమాకు ఓకే చెప్పిందని ముంబయి సినీ వర్గాల్లో వినిపిస్తున్నది. 'యానిమల్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్ తర్వాత సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రానున్న 'స్పిరిట్' సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలేర్పడ్డాయి. అక్టోబర్‌లో సెట్స్‌పైకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తొలుత ఈ చిత్రంలో దీపికా పడుకోన్‌నే నాయికగా అనుకున్నారని, అయితే డేట్స్ అడ్జెస్ట్ చేసుకోలేక ఆమె వదులుకుందని తెలిసింది. ఇప్పుడు సినిమా షూట్ ఆలస్యమయ్యే పరిస్థితి ఉండటంతో దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కొత్త షెడ్యూల్‌తో దీపికాను కలిశారట. అక్టోబర్ నుంచి తనకు వేరే సినిమాల కమిట్‌మెంట్స్ ఏమీ లేకపోవడంతో దీపికా పడుకోన్ వెంటనే సమ్మతించిందని తెలిసింది. 'స్పిరిట్' చిత్ర కథాంశంతో పాటు తన పాత్రను తీర్చిదిద్దిన విధానం దీపికాను బాగా ఇంప్రెస్ చేసిందని టాక్. ఈ సినిమాలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ సంస్థలునిర్మించనున్నాయి.



# హృదయం లోపల.. ఖననం జరిగెనా..

దేవరకొండ విజయ్ హీరోగా రూపొందుతోన్న ప్రస్టేజియస్ పానిండియా ప్రాజెక్ట్ 'కింగ్‌డమ్' ప్రమోషన్స్‌తో దూసుకుపోతున్నది. ఇప్పటికే ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచేస్తున్న నేపథ్యంలో.. శుక్రవారం ఈ సినిమాలోని తొలి గీతాన్ని మేకర్స్ విడుదల చేశారు. కథలో భాగంగా సాగే మాంటేజ్ సాంగ్ ఇది. హీరో క్యారెక్టరైజేషన్, హీరోహీరోయిన్ల మధ్య సాగే రహస్య ఒప్పందం.. తద్వారా వారిమధ్య చిగురించిన ప్రేమబంధం.. ఇవన్నీ ఈ పాటలో దర్శనమిస్తున్నాయి. ఈ పాటను బట్టి చూస్తే.. విజయ్ దేవరకొండ కిల్లర్‌గా, భాగ్యశ్రీ బోర్సే డాక్టర్‌గా కనిపిస్తున్నారు. పాట కూడా శ్రావ్యమైన సంగీతంతో వినసొంపుగా సాగింది. పిక్చరైజేషన్ కూడా ట్రెండీగా, కథపై ఆసక్తిని పెంచేలా ఉంది. ఈ పాట విడుదల సందర్భంగా సంగీత దర్శకుడు అనిరుధ్‌కి హీరో విజయ్ దేవరకొండ ఎక్స్(ట్విటర్) ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు.

# మిర్యాలగూడ తహసిల్దారుగా సంతోష్ కిరణ్

**మిర్యాలగూడ మే 3 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ తహసిల్దారుగా సంతోష్ కిరణ్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆయనను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఈ నెల ఒకటిన ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు తహసిల్దారుగా పనిచేసిన ఎన్.హరిబాబు నల్గొండకు బదిలీ చేయగా ఆయన స్థానంలో దేవరకొండలో పనిచేస్తున్న సంతోష్ కిరణ్ ను మిర్యాలగూడకు బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం మర్యాదపూర్వకంగా నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ ను కలిసి ఆశీస్సు పొందారు. తహసీల్దార్ గా బాధ్యతలు






చేపట్టిన ఆయనకు డిప్యూటీ తహశీల్దార్లు ప్రవీణ్ కుమార్, రజినీకాంత్, సీనియర్ అసిస్టెంట్ ఎంఏ.మతీన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు టి. రామకృష్ణ, సత్యనారాయణ, జెఎ అశోక్, కంప్యూటర్ ఆపరేటర్ సత్యలు స్వాగతం పలికారు. మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సమస్యల సాధనకు పోరు బాటే





## టీయూడబ్ల్యూజేతోనే జర్నలిస్టులకు మేలు పనిచేసే ప్రతి జర్నలిస్ట్ కు అక్రిడేషన్ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సమావేశంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలోనే అతి పెద్ద జర్నలిస్టుల సంఘంగా టీయూడబ్ల్యూజే నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే–ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ స్పష్టం చేశారు. జర్నలిస్టుల పక్షపాతిగా నిలబడి, వారి సంక్షేమం కోసం నిస్వార్థంగా పోరాడే శక్తి కేవలం తమ సంఘానికే ఉందని, గత 65 యేండ్ల నుండి జర్నలిస్టులకు మేలు చేస్తుండడం వల్లే ఈ సంఘాన్ని విశ్వసిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా టీయూడబ్ల్యూజే–ఐజేయు మొదటి కార్యవర్గ సమావేశం అధ్యక్షుడు ఎండి సలీమ్ పాషా అధ్యక్షతన ఎల్ బీ నగర్ లో శనివారం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డితో కలిసి విరహత్ అలీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విరహత్ అలీ మాట్లాడుతూ రాష్ట్రంలోనే రంగారెడ్డి జిల్లాలో యూనియన్ బలోపేతంగా ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో జర్నలిస్టులు పొందుతున్న సౌకర్యాలన్నీ ఉమ్మడి రాష్ట్రంలో తమ సంఘం సాధించినవేనని, గత పదేళ్ల కాలంలో జర్నలిస్టులకు ఆశించిన ప్రయోజనాలేమి లేవని విరాహత్ విచారం వ్యక్తం చేశారు. ఓ వైపు మీడియా సంస్థలకు బాసటగా నిలిచి, మీడియా స్వేచ్ఛను పరిరక్షిస్తూనే, మరోవైపు జర్నలిస్టుల గొంతుకగా నిలబడి, వారి హక్కుల సాధనకై నిరంతరం పోరాటాలు చేస్తున్నామని ఆయన తెలిపారు. నాటి నుండి నేటి వరకు తమ సంఘం ఏ రాజకీయ పార్టీకి అనుబంధంగా పనిచేయలేదని, ఏ ప్రభుత్వానికి వత్తాసు పలకలేదని, జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యంగా గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాడుతుందన్నారు. నేడు ప్రజల్లో మీడియా పట్ల విశ్వాసం సన్నగిల్లిపోవడానికి కారణాలను విశ్లేషించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనిపై తమ సంఘం ప్రత్యేక దృష్టి సారించినట్లు విరాహత్ స్పష్టం చేశారు. పవిత్రమైన జర్నలిజం వృత్తిని అపవిత్రం చేసే శక్తులకు తగిన గుణపాఠం చెబుతామని ఆయన హెచ్చరించారు. అక్రిడేషన్ కార్డులు మరోసారి పొడిగింపు ఉండదని, జూన్ నెలలో ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు. కోర్టు కేసుల వల్ల కొంత సమయం పట్టిందని కమిటీ వేసి ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చినట్లు త్వరలో జిల్లా, రాష్ట్ర స్థాయి అక్రిడేషన్ కమిటీలు వేయనున్నట్లు విరహత్ అలీ పేర్కొన్నారు. యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిజాన్ని తమ సంఘం ప్రోత్సహిస్తుందని చెప్పారు. తమ సంఘానికి ఉన్న సుదీర్ఘ పోరాటాల చరిత్ర, హక్కుల సాధనతోనే రాష్ట్రంలో వేలాది జర్నలిస్టుల విశ్వాసాన్ని, అదరాభిమానాల్ని చూరగొంటున్నట్లు ఆయన తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం త్వరలో జిల్లా ఇంచార్జ్ మంత్రి,అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.జిల్లా అధ్యక్షులు ఎండి సలీమ్ పాషా మాట్లాడుతూ జిల్లాలో గత పదేళ్లుగా 5 లక్షల ప్రత్యేక భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో జర్నలిస్టులకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారానికి దశల వారిగా ఉద్యమిస్తాం అన్నారు.ఈ సందర్భంగా విరహత్ అలీ చేతులమీదుగా 5 లక్షల భీమా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేకల సత్యనారాయణ మాట్లాడుతూ త్వరలో ఎల్ బి నగర్ లో జర్నలిస్టులకు మాస్టర్ హెల్త్ చెకప్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు.ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీశైలం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాధ కిషన్,మాజీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్,భాస్కర్,దుపమ్ ప్రసాద్, శశి పాల్, మధు కుమార్, షకీల్,ప్రణయ్ ముదిరాజ్, సత్యనారాయణ, నరసింహా రావు, సురేందర్, సుభాష్ రెడ్డి, శేఖర్, ఆంజనేయులు, కృష్ణ, కరుణాకర్, పాండు యాదవ్, దర్శనం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కులగణన తెలంగాణ విజయం

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

కేంద్ర ప్రభుత్వం కులగణనపై తీసుకున్న తాజా నిర్ణయం తెలంగాణ ప్రభుత్వ విజయానికి నిదర్శనమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా



ముదిగొండ మండలంలోని మల్లన్నపాలెం గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటిగా కులగణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టు–కుని ప్రభుత్వం అన్ని నిర్ణయాల్లో కులగణనను పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. కులగణన సర్వే ఫలితాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలన్న డిమాండ్ చేసిన సంగతి ఆయన గుర్తు చేశారు. కానీ అప్పట్లో కేంద్రం స్పందించకపోయినప్పటికీ, ఇప్పుడు ప్రజల ఒత్తిడికి తలొగ్గి కులగణన చేపట్టేందుకు ఒప్పుకున్నట్టు– తెలిపారు. ఇన్నాళ్లు రాష్ట్రంలో జరిగిన కులగణనను విమర్శించిన బీజేపీ ఇప్పుడు అదే మార్గాన్ని అనుసరించడాన్ని సానుకూల పరిణామంగా అభివర్ణించారు. రాష్ట్రంలోని బీసీలు ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అండగా నిలవాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.




# ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

## రైతులకు అందిస్తున్న సహకారంతోనే సాధ్యం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

**హనుమకొండ, అక్షిత ప్రతినిధి :**

ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. కలెక్టర్ వెరిఫై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని.. రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదేనని.. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్, వ్యవసాయ శాఖలకు ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందులో భాగంగానే ఏ రాష్ట్రంలో పండని విధంగా తెలంగాణలో వానాకాలం, యాసంగిలో వరి పండిందని తెలిపారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని.. రెండు సీజన్లలో రబీ, యాసంగి సీజన్లలో సన్న ధాన్యానికి రూ.500 రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌ను ఇస్తోందని.. ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఎఫ్‌సీఐకు ధాన్యం అమ్మే రాష్ట్రాల్లో తెలంగాణే ముందు వరుసలో ఉందని తెలిపారు. దేవాధుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవున్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌ను కూడా సందర్శించామన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టామని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు– తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీ–ఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను ఈ సీజన్‌లో పూర్తి చేస్తామన్నారు. రైతులకు నీరందించి సాగును సస్యశ్యామలంగా చేయడానికి కృషి చేస్తిన్నామన్నారు. రైతన్నల అద్భుతంగా పంటలను పండించారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల నుంచి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తోందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY



## తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 4 మే 2025 | పేజీలు : 8


### భాస్కర్ రావు అక్రమాలపై విచారించి చర్యలు తీసుకోవాలి



వార్త 8లో

# వడ దెబ్బ బారిన పడొద్దు

### ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో కోరారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలో ఎవరు వడదెబ్బకు గురికాకుండా వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల అధికారులు వడదెబ్బ నివారణపై వారి వారి ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయదగినవి, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు.



వార్త 2లో



## పారిశుధ్య కార్మికులకు అండగా ఉందాం

వార్త 8లో



## ఖమ్మంలో ఇగ్నైట్ పాఠశాల ప్రారంభం

వార్త 8లో

## వేముల వీరేశంను సన్మానించిన పుల్లెంల సతీష్

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి :**

నకిరేకల్ శాసన సభ్యుడు వేముల వీరేశంను శనివారం మాడ్గులపల్లి మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పుల్లెంల సతీష్ మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశంను పుల్లెంల సతీష్ శాలువా కప్పి సన్మానించారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ దళిత కార్యకర్త లు ,నాయకులకు ప్రభుత్వం భర్తీ చేయనున్న నామినేటెడ్ పదవులలో సాముాచిత స్థానం కల్పించాలని కోరారు.



# నీట్ పరీక్షకు సర్వం సిద్ధం

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



వార్త 2లో



## తిరుమలాయపాలెం మండలంలో పర్యటించిన ఎమ్మెల్సీ తాతా మధు

వార్త 8లో

# వడ దెబ్బ బారిన పడొద్దు

## ప్రజలు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో కోరారు.అధిక ఉష్ణోగ్రతల కారణంగా జిల్లాలో ఎవరు వడదెబ్బకు గురికాకుండా వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల అధికారులు వడదెబ్బ నివారణపై వారి వారి ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయదగినవి, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేయాలని ఆదేశించారు. ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ తప్పని పరిస్థితుల్లో బయటకు వెళ్లాల్సి వస్తే టోపీ ధరించడం, తలకు తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు చేయవద్దని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాలకంటే వేసవిలో ఎక్కువ మోతాదులో మంచి నీరు,మజ్జిగ,పళ్ళ రసాల వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, నీటిని ఎక్కువగా తీసుకోవాలని, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని భుజించాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించాలని చెప్పారు.త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేడిమి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చెప్పారు.ఉపాధి హామీ కూలీలు ఉదయం వేళల్లోనే పనులు చేసేలా చూడాలని, పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడనిచ్చేలా షామియానా లు, తాగునీటిని,ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పి.హెచ్.సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.

# నీట్ పరీక్షకు సర్వం సిద్ధం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నీట్ ప్రవేశ పరీక్షకు అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.శనివారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రం, అలాగే మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఏర్పాటుచేసిన నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తో కలిసి తనిఖీ చేశారు.ముందుగా జిల్లా కేంద్రంలోని రామగిరిలో ఉన్న మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ సౌకర్యాలను, బందోబస్తు ఏర్పాట్లను తనిఖీ చేశారు. అనంతరం ఎంజి యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.కాగా నీట్ అండర్ గ్రాడ్యుయేట్ -2025 ప్రవేశ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా, 7 కేంద్రాలు నల్గొండ జిల్లా కేంద్రంలోనే ఉన్నాయి. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో 4 పరీక్ష కేంద్రాలు, ఎన్జీ కళాశాలలో ఒకటి, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఒకటి, కేంద్రీయ విద్యాలయలో మరొక పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం 2087 మంది అభ్యర్థులు నీట్ ప్రవేశ పరీక్షకు హాజరుకానున్నారు. ప్రవేశ పరీక్ష నిర్వహణలో భాగంగా పరీక్ష కేంద్రాలలో ఏర్పాట్లను ఆమె తనిఖీ చేయడమే కాక పరీక్ష కేంద్రాల సూపరింటిండెంట్లు,నోడల్ అధికారి, సంబంధిత శాఖల అధికారులకు మరోసారి ఆదేశాలు జారీ చేశారు. పరీక్షరాసే అభ్యర్థులు ఉదయం 11 గంటలకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆమె కోరారు. మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత పరీక్ష కేంద్రం ప్రధాన గేట్లను మూసివేయడం జరుగుతుందని పునరుద్ఘాటించారు. పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రంలో మౌలిక వసతులు అన్నింటిని మరోసారి పరిశీలించుకోవాలని ముఖ్యంగా తాగు నీరు, విద్యుత్, ఫ్యాన్లు, మెడికల్ సౌకర్యాలు ,తదితర అన్నింటిని పునః పరిశీలించాలని తెలిపారు. జిల్లా ఎస్పీ చంద్ర పవర్,స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ రాజ్ కుమార్, అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ ఆర్డీవో వై .అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాంరెడ్డి ,నీట్ నోడల్ ఆఫీసర్ ,కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.



# సీఎం సహాయ నిధి పేదలకు వరం

## జిల్లా కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి మర్రి ఎలియాస్




**అక్షిత న్యూస్, వేములపల్లి:**

మనసున్న తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని రావులపెంట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మర్రి ఎలియాస్ అన్నారు. వేముల పల్లి మండలం రావులపెంట గ్రామానికి చెందిన అండ్లపూరి అభిషేక్ ఇటీవల అనారోగ్యానికి గురివై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది ఏలియాస్ ద్వారా ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో అభిషేక్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజురైన రూ. 1,00,000 విలువ గల చెక్కు ల శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్రి ఎలియాస్ చేతుల మీదగా లబ్దిదారునికి అందచేశారు.ఈ కార్యక్రమంలో రావులపెంట గ్రామ కాంగ్రేస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చలి వేంద్రము ప్రారంభించిన బిజెపి రవి కుమార్ యాదవ్...

**కూకట్ పల్లి అక్షిత ప్రతినిధి..**

శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్123 పరిధిలోనీ జాతీయ రహదారి కళామందిర్ బస్ స్టాప్ లో వీరూ యాదవ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగినది. శనివారం వీరు యాదవ్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్. అనంతరం బిజెపి నాయకులతో కలిసి చలివేంద్రం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ ప్రధాన రహదారి పైన పోయే బాటసారులకు వేసవి కాలంలో చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి యువత ముందుకు రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,సీనియర్ బిజెపి నాయకులు,బీసీ మోర్చా నాయకులు,ఏసి మోర్చా నాయకులు,మహిళా మోర్చా నాయకురాలు,నాయకులు, కార్యకర్తలు,మహిళలు,యువత తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ఖరారు

## రెవెన్యూ అధికారులతో కలెక్టరేట్‌లో సమావేశంలోకలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో ఒక పైలట్ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 5 నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించిన విధంగా జిల్లాలో మూసా పేట మండలాన్ని పైలెట్ మండలం గా ఎంపిక చేసినట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.మూసాపేట పైలెట్ మండలంలో ఈనెల 5 నుంచి 13 వరకు అన్ని గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. మూసాపేట పైలెట్ మండలంలో అన్ని గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు తహ సిల్దారుల ఆధ్వర్యంలో రెండు రెవెన్యూ టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కొక్క టీం లో ఏడుగురు రెవెన్యూ సిబ్బంది ఉంటారని తెలిపారు .ప్రతిరోజు రెండు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, ఈ రెవెన్యూ సదస్సుల్లో రైతులు ఎదుర్కొనే భూ సమస్యలు ధరణి ద్వారా పరిష్కారం కాని సమస్యలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం పరిష్కారం చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూల్ ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూసాపేట మండలం పైలెట్ మండలంలో ఈనెల 5వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు శక్రా పూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో , తునికిని పూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఈనెల 6 తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జానంపేట గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, వేముల గ్రామంలో రైతు వేదిక వద్ద, ఈనెల 7 వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోల్కంపల్లి గ్రామంలో రైతు వేదికలో, సంకల్మద్ది గ్రామంలో రైతు వేదికలో ఈ నెల 8వ తేదీన ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొమిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, నందిపేట గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఈనెల 9వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మహమ్మద్ హుస్సేన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, నిజాలాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో, ఈ నెల 12 వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తిమ్మాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో, దాసరపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో, ఈనెల 13వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కనకా పూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ భూ సంబంధిత పేరు తప్పులు విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూస్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వేనెంబర్ మిస్సింగ్,, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదా బైనామా కేసులు, సరిహద్దు సమస్యలు, పార్ట్ –బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు, పట్టా లేకుండా ప్రభుత్వ భూములు కబ్జా కలిగిన వివరాలు సేకరణ తదితర భూ సమస్యలను సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త చట్టం ప్రకారం అధికారులు పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు రెవెన్యూ సదస్సులలో ప్రభుత్వమే నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని, రైతులు దరఖాస్తులను నింపి సంబంధిత ధ్రువ పత్రాలు జతపరిచి రెవెన్యూ సదస్సులలో అధికారులకు అందజేయాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను కంప్యూటర్లో నిక్షిప్తం చేయడం జరుగుతుందని తెలిపారు కొత్త భూభారటి చట్టం లో పొందుపరిచిన నియమాల ప్రకారం దరఖాస్తులు అన్ని పరిష్కారం చేయడం జరుగుతుందని తెలిపారు సమావేశంలో రెవెన్యూ అధికారులకు రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను ఎలా పరిష్కారం చేయాలో జిల్లా కలెక్టర్ తెలియజేశారు రైతులు మూసాపేట పైలెట్ మండలంలో అన్ని గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం ఈనెల 5వ తేదీ నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న భూభారతి రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని తమ భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను అందజేసి ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు . ఈ సమావేశంలో రెవెన్యూ కలెక్టర్ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు

# బూరుగు లక్ష్మమ్మ పార్థికదేహానికి నివాళులర్పించిన పత్రిక మిత్రులు నాయకులు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేట మండలంలోని నవతెలంగాణ విలేకర్ బూరుగు వెంకటేష్ తల్లి బూరుగు లక్ష్మమ్మ మృతి చెందగా విషయం తెలుసుకున్న పత్రిక మిత్రులు నాయకులు పట్టణ కేంద్రంలోని వారి ఇంటికి వెల్లి పార్థిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరమార్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో పత్రిక మిత్రులు కనతాల శశిధర్ రెడ్డి, ఎండి తకియొద్దీన్, లవణ ఉపేందర్, కుకడాల మహేందర్ రెడ్డి, మాంద్ర సత్యం ,బొడ్డు పరశురాం, నాయకులు ఆకవరపు మధుబాబు, వనం బిక్షం, వీరమల్ల వెంకటయ్య, పాండురంగాచారి, నందు, నాయకులు పాల్గొన్నారు.

# కుల మతాల పేరుతో దాడులు జరిగితే సహించం



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

కుల మతాల పేరుతో దళితులపై దాడులు జరుగుతే సహించబోమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. ఈ సందర్భంగా శనివారం చేర్యాల మండలం లోని వేచరేణి గ్రామ గ్రామానికి చెందిన ఎల్లాదాస్ నగర్ లో జరిగిన ఘటన స్థలానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య చేరుకొని దళిత యువకుడు అజయ్ ను కట్టెసి కొట్టుకుంటూ బట్టలు విప్పి ఊరేగించిన సంఘటన పై శనివారం రోజున విచారణ జరిపారు. ఈ సందర్భంగా అజయ్ పై దాడి వివరాలను ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. వేరే గ్రామానికి చెందిన బిజెపి,విహెచ్ పి,భజరంగ్ దళ్ నాయకులు అజయ్ పై దాడి చెసి జై శ్రీ రామ్ అంటు నినాదాలు చేస్తు బట్టలు విప్పి దాడి చెశారని వివరించగా, ఇలాంటి నిందితులను నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ చట్టాన్ని చేతుల్లో కి తీసుకొని దాడి చెస్తే సహించమన్నారు. అజయ్ పై దాడి చేసిన నిందితులందరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసులు నమోదు చేయాలని పోలీస్ కమిషనర్, ఎసిపి లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన ఫ్రంట్ డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, డీహెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షులు రామగల్ల నరేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సనవాల ప్రసాద్, బేడ బుడగ జంగాల హక్కుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు చింతల రాజలింగం, షెడ్యూల్ పాల్గొన్నారు.

# బిఎల్ఆర్ జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

## సీనియర్ కాంగ్రెస్ నాయకుడు

## డా. శ్రీనివాస్ రెడ్డి

**అక్షిత న్యూస్, మాడ్గులపల్లి:**

మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకను పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం మిర్యాలగూడ రాజీవ్ గాంధీ స్టేడియం లో అంగరంగ వైభవంగా నిర్వహించే వేడుకలను విజయవంతం చేయాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డా.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని తోపుచర్ల గ్రామంలో ఆయన మీడియాతో



మాట్లాడుతూ ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో ప్రముఖ గాయని మంగ్లీ హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజ ప్రభుత్వ హాయంలో మిర్యాలగూడ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ప్రదర్శన నిర్వహించనున్నట్లు అయన తెలిపారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అభిమానులు సకాలంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ జన్మదిన వేడుకలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ఘనంగా బిజెపి నేత,సంఘ సేవకులు కృష్ణమూర్తి చారి జన్మదిన వేడుకలు.....





**పటాన్ చెరు అక్షిత ప్రతినిధి..**

బిజెపి సీనియర్ నాయకులు మరియు కంజర్ల కృష్ణమూర్తి చారి ఫౌండేషన్ చైర్మన్ కంజర్ల కృష్ణమూర్తి పుట్టినరోజు వేడుకలను బీహెచ్ఈఎల్ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం నందు అశేషమైనఅభిమానులు, పలు పార్టీలకు చెందిన సీనియర్ నాయకుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అంజి రెడ్డి , బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, మరియు ఏసీపీ కిరణ్ కుమార్ , గూడెం మధుసూదన్ రెడ్డి , అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగ రెడ్డి , పటాన్చెరువు మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్ ,అఫ్జల్ , పృథ్వీరాజ్ ,విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మదన్మోహన్ చారి గారు, అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం , సుదర్శన్ చారి, బిజెపి 111 మరియు 112 డివిజన్ నాయకులు ,రాజేందర్ చారి, శ్రీనివాస్ చారి, నవీన్ చారి,చంద్రయ్య చారి, అంజయ్య చారి, సాయి వెంకట హర్ష చారి, సాయిబాబా చారి, శ్రీకాంత్ చారి,మధు చారి, దేవేందర్ చారి, నరసింహా చారి,మరియు ఇతర బిజెపి నాయకులు, కార్యకర్తలు, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సోదరులు, ఇతర కాలనీ ప్రెసిడెంట్లు పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలకు విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకున్నారు, పెద్దమ్మ అమ్మవారి దయతో అందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

# జనసేన పార్టీ తరుపున పై చదువుల కోసం ఆర్థిక సహాయం

## హుజూర్నగర్ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు ఆధ్వర్యం లో ఆర్థిక సహాయం.

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండల పరిధిలోని దిర్శించర్ల గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల లో ఇటీవల వెలువడిన 10 వ తరగతి పరీక్షల ఫలితాల్లో గవర్నమెంట్ పాఠశాలలో జిల్లా లో మూడవ ర్యాంక్, మండల పరిధిలోని మొదటి ర్యాంక్ సాధించిన దామరచర్ల ప్రణవి, దామరచర్ల రవి - నాగలత గార్ల కుమార్తె, 564 మార్కులు సాధించడం జరిగింది..ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ కూడా మంచి మార్కులు సాధించి నందుకు హుజూర్ నగర్ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వర రావు ఆ విద్యార్థికి సన్మాన కార్యక్రమం నిర్వహించి,ఆర్థిక సహాయం నాలుగు వేల రూపాయలు పై చదువులు కొరకు అందచేయడం జరిగింది.. ఆయన మాట్లాడుతూ... జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తి తో ప్రభుత్వ పాఠశాలలో చదువు తున్న విద్యార్థుల కి సహాయం చేయడం, సమాజం లో చదువు కు ఉన్న ప్రాధాన్యత గురించి తెలియ చేయడం జరిగింది.ఆ విద్యార్థి పై చదువులు చదివి మంచి ఉద్యోగం సాధించి తను కూడా భవిష్యత్ లో ఎంతో మందికి ఆదర్శంగా నిలిచి, ఎంతో మందికి తోడ్పాటు అందించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థి ప్రణవి, వారి తండ్రి రవి, జనసేన వీరమహిళలు సరికొప్పుల విజయలక్ష్మి, వరమ్మ, జనసైనికులు సాయిచరణ్, చందు, కొమ్మరాజు శ్రీను, ప్రసాద్, అంజి, రవి, అర్జున్, సామాజిక కార్యకర్తలు జింకల భాస్కర్, దేవిరెడ్డి నాగిరెడ్డి, స్కూల్ ఉపాధ్యాయులు , లయన్స్ క్లబ్ సభ్యులు జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు..




# శేరిలింగంపల్లి నూతన జోనల్ కమిషనర్‌తో రవీందర్ యాదవ్ భేటి...

## కమిషనర్ దృష్టికి నియోజకవర్గంలోని సమస్యలు త్వరలోనే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

నూతన జోనల్ కమిషనర్ హేమంత్ తో భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించడంతో ఆయనను కలిసిన రవీందర్ యాదవ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజవకర్గంలోని పలు సమస్యలను ఆయనకు వివరించినట్లుగా వెల్లడించారు. శేరిలింగంపల్లి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను కమిషనర్ కు రవీందర్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గం గురించి ఇద్దరి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగింది. శేరిలింగంపల్లి కమిషనర్ గా హేమంత్ రావడంతో అభివృద్ధి వేగంగా సాగుతుందన్న ధీమాను వ్యక్తం చేశారు. అలాగే సమావేశంలో పలు డివిజన్ లో చేపట్టాల్సిన పనులను, ప్రజలకు ఉన్న సమస్యలను వివరించారు. వాటిపై త్వరలోనే అధికారులతో సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారని రవీందర్ యాదవ్ వెల్లడించారు.

## బీజేపీ పార్టీ సంఘటన-సంరచన కమిటీ ఎన్నిక

**నడిగూడెం,అక్షిత న్యూస్ :**

మండల కేంద్రం లోని బిజెపి పార్టీ కార్యాలయంలో సంఘటన-సంరచన సమావేశంలో నడిగూడెం మండలం కమిటీ ని శనివారం మండల ప్రభారీ, రాష్ట్ర నాయకులు మల్సూర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు బండారు వీరబాబు అధ్యక్షత వహించారు. కమిటీ సభ్యులు గా బిక్షం రెడ్డి, గురవయ్య,శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, చిలక బాలకృష్ణ,శోభ రాణి,ఉపేందర్, గోపాలకృష్ణ, గురుస్వామి, మేకల గౌరమ్మ, బండారు రవి, గట్టి కొప్పుల గోపిరెడ్డి పాల్గొన్నారు.



# దళితులపై మతోన్మాద దాడులను ఖండించండి

**-దాడికి పాల్పడిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి**

**-తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ**




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

దళితులపై జరుగుతున్న దాడులను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ కోరారు.ఖమ్మం అంబేద్కర్ సెంటర్ నందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణలోని సిద్దిపేట జిల్లాలో చేర్యాల మండలం వేచరేణి గ్రామం ఎల్లాదాస్ నగర్ ఎస్సీ ఉపకులం బేడ బుడగ జంగం యువకుడు ఉపిది అజయ్ అనే దళిత యువకుడు ఆంజనేయ స్వామి దేవాలయంలోకి ప్రవేశించి దండం పెట్టుకున్నందుకు అంటరాని వాడు ఆలయంలోకి ప్రవేశించాడనే నెపంతో మతోన్మాద ఉన్మాదులు ఆ యువకుడి పై దారుణంగా దాడి చేసి బట్టలు విప్పి వీధుల్లో తిప్పుతూ చిత్రహింసలకు గురి చేశారు దేవాలయం ముందు కట్టేసి కొట్టారు చెప్పలేని బూతులతో తిడుతూ చిత్ర హింసలకు గురిచేశారు దళిత యువకుడు పై దాడిచేసి హింసించిన మతోన్మాద గుండాలను తక్షణమే అరెస్టు చేసి అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు దళితులపై జరుగుతున్న దాడులను సమాజమంతా ముక్తకంఠంతో ఖండించాలని కోరారు బేడా బుడగ జంగం ఖమ్మం జిల్లా అడధ్యక్షులు చిన్నగంగయ్య డక్కలి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గౌరవరపు డేవిడ్ రాజు ఎమ్మార్పీఎస్ టి యస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు మాదిగ జేఏసీ ఖమ్మం జిల్లా అడధ్యక్షులు జిల్లా విజయ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణలో మతోన్మాద శక్తులు ఉత్తర ప్రదేశ్ బీహార్ తరహాలో దళితులపై దాడులు చేస్తున్నారని గుర్తుచేశారు ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో అశాంతిని సృష్టించాలని కొంతమంది మతం ముసుగులో దళితులను టార్గెట్ చేసి దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం మతోన్మాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు దళితులపై జరుగుతున్న దాడులను సంఘటితంగా అరికట్టాలని వారు సూచించారు దళితులకు ఎక్కడ అన్యాయం జరిగినా దళిత సంఘాలు ఐక్యంగా పోరాడుతాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎంహెచ్డీ జిల్లా నాయకులు జంగం వెంకయ్య మాదిగ కుక్కల కృష్ణ మాదిగ బచ్చలకూరి శ్రీనివాసరావు పొంగు వెంకటేశ్వర్లు పుల్లూరి శ్రీనివాస్ తగరం నాగరాజు తగరం శ్రీ హర్ష తగరం వెంకటేశ్వర్లు తగరం సత్యం పుల్లూరి గౌతమ్ తగరం ఉపేందర్ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి

**-ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర నేతలు గడ్డం లింగమూర్తి,ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు**

## విజ్ఞప్తి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

మేడే ఉత్సవాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసి కార్మికుల సమ్మెపై స్పందించటాన్ని ఆర్టీసి ఎస్ డబ్ల్యుఎఫ్ స్వాగతిస్తున్నదని రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆర్టీసి కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చలు జరిపి వెంటనే సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి కి వారు విజ్ఞప్తి చేశారు.శనివారం సాయంత్రం ఖమ్మం లోని సిహెచ్.వి రామయ్య స్మారక భవనంలో వారు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆర్టీసి కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అనేకసార్లు రవాణా శాఖ మంత్రి కి ఆర్టీసి యాజమాన్యానికి వినతిపత్రాలను ఆర్టీసి యూనియన్లు సమర్పించాయని అనేక రూపాలలో ఆందోళనలు నిర్వహించాయని గత 18 నెలలుగా ప్రభుత్వం నుండి కాని ఆర్టీసి యాజమాన్యం నుండి కాని ఎలాంటి స్పందన రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత 2013 బాండ్ల డబ్బులు విడుదల చేయటం,2017 వేతన సవరణ జరపటాన్ని ఆర్టీసి కార్మికులు గుర్తుంచుకుంటారని వారు అన్నారు.వేతన సవరణ ద్వైపాక్షిక చర్చ ల ద్వారా జరపటం చట్టబద్ధమని అయితే 2017 వేతన సవరణ ఏకపక్షంగా జరిగిందని అరియర్స్ ను రిటైర్మెంట్ సమయంలో చెల్లిస్తామని ప్రకటించి తీరని అన్యాయం చేసిందన్నారు. అందులో అలవెన్సులు వంటివి ఇంకా అనేకం పరిష్కరించవలసిన సమస్యలు ఉన్నాయని వారు అన్నారు.మరో రెండు వేతన సవరణలు,2017 ఏరియర్స్, పెరిగిన పనిభారం,ఉద్యోగ భద్రత, అధికారుల వేధింపులు లాంటి అనేక సమస్యలతో ఆర్టీసి కార్మికులు ఇబ్బందిపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# దళితుల భూమిలో దౌర్జన్యంగా రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్

**అక్రమంగా రోడ్డు వేస్తున్న కాంట్రాక్టర్ పై ఎస్సి,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రజాసంఘాలు డిమాండ్**

**కొడంగల్,అక్షిత ప్రతినిధి:**

కొడంగల్ మండలం పర్సపూర్ గ్రామనికి చెందిన ఇస్వప్ప మరియు ప్రవీణ్ కుమార్ అనే దళితుల పట్టా భూమి 30 గుంటలో నుంచి అక్రమంగా కాంట్రాక్టర్ రోడ్డు వేస్తున్న ప్రదేశాన్ని నేడు వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ,ఎస్సి, ఎస్టీ,బిసి, మైనారిటీ, హక్కుల పోరాట సంఘం, ఎస్సీ,ఎస్టీ మనిటరింగ్ కమిటి నాయకులు పరిశీలించారు.దళితుల భూములో వారి అనుమతులు లేకుండా అక్రమంగా రోడ్డు వేస్తూ,



వారిని ఆర్థికంగా నష్టపరిచిన కాంట్రాక్టర్ పై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని,అతని కాంట్రాక్టర్ లైసెన్స్ ను వెంటనే బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని, రోడ్డు పనులను వెంటనే నిలిపివెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చెంద్రయ్య, కొత్తూరు చెంద్రయ్య, ఎస్సీ ఎస్టీ కమిటీ మెంబర్ కె. దస్తప్ప మాట్లాడుతూ... ఒక వ్యక్తి, రైతు భూమి ఎలాంటి పరిస్థితిలోనైనా ప్రజాప్రయోజనాలా కొరకు తీసుకొవాలనుకుంటే 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నోటిఫికేషన్ జారిచేసి బాధితులకు అట్టి నోటీస్ లు అందజేసిన వారి సమ్మతి ప్రభుత్వం తీసుకోవాలి. ఒకవేళ బాధితులు ఒప్పుకుంటే వారికి చట్టప్రకారం మార్కెట్ రేటుకి 4 రేట్లు అదనంగా నష్ట పరిహారం చెల్లించాలి.అలాకాకుండా దౌర్జన్యం గా దళితుల భూమిని లాక్కొని కాంట్రాక్టర్ అక్రమంగా రోడ్డు వెయ్యడం చట్టావిరుద్ధం అందుకొరకని తక్షణమే రోడ్డుపనులు నిలిపి వేసి కాంట్రాక్టర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాం. లేక పోతే పెద్దఎత్తున ఆందోళన చెపాడాతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం బాధితులు ఇస్వప్ప, జి. చిన్నయ్య, సి. రాజు, బి. హన్మంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముదిమణిక్యం గ్రామము లో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకొనుటకు స్థలము లు కేటాయించలి

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

ముదిమణిక్యం గ్రామము లో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకొనుటకు స్థలము లు కేటాయించాలని ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ని మరియు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ని సబ్ కలెక్టర్ నారాయన్ అమిత్ ని కలిసి గ్రామం లోని ప్రభుత్వ స్థలము లలో కొత్త ఇందిరమ్మ కాలనీ నిర్మించుటకు స్థలములు కేటాయించమని అలాగే గ్రామంలో ఉన్న నీటి సమస్య ను పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చిన గ్రామ ప్రజలు.

# మతిస్థిమితం లేని దళిత యువకుడిపై దాడి సరికాదు

## దేవుడినీ అవమానిస్తే పోలీసులకు అప్పగించాలి

## ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలో దేవుడి విగ్రహాన్ని అవమానించాడని ఎల్లదాస్ నగర్ కు చెందిన మతిస్థిమితం లేని దళితుడైన అజయ్ అనే యువకుడి పై మతోన్మాద శక్తులు దాడి చేయడం సరికాదు అని జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ అజయ్ అనే యువకుడు దేవుడి విగ్రహాన్ని అవమానిస్తే వెంటనే పోలీసులకు అప్పగించాలి కానీ, చట్టాన్ని ఉల్లంగించి యువకుడిని తాళ్లతో కట్టివేసి కొట్టడమే కాకుండా ప్రధాన రహదారిపై ఊరేగిస్తూ బట్టలు ఊడదీయడం దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. జై శ్రీరామ్, వందేమాతరం అంటేనే దేశంలో ఉండాలని మతోన్మాద శక్తులు నినాదాలు చేయడం అభ్యంతరకరంగా ఉందని అన్నారు. వేచరేణి గ్రామంలో జరిగిన ఘటనపై పోలీసులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని, దాడికి పాల్పడిన మతోన్మాద శక్తులపై చట్టపరమైన చర్యలు చేపట్టి, ఇలాంటి ఘటనలు మరోసారి జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర బీసీ సంఘం

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంబాబు

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన క్యాబినెట్ సమావేశంలో త్వరలో జరగబోయే జనాభా లెక్కల్లో కులాల వారిగా లెక్కిస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి శనివారం నాడు తిరుమలగిరి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో కేంద్ర ప్రభుత్వానికి బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా తన్నీరు రామ్ ప్రభు మాట్లాడుతూ 1931 సంవత్సరంలో బ్రిటిష్ వారు జనాభా లెక్కల్లో కులాల వారిగా లెక్కించడం జరిగిందని 1947 లో స్వాతంత్రం వచ్చిన నాటి నుండి 2025 వరకు అధికారంలో ఉన్నటువంటి ఏ ప్రభుత్వం అయిన పది సంవత్సరాలకు ఒకసారి జనాభా లెక్కలు సేకరించినారే తప్ప కులాల వారిగా సేకరించలేదని అన్నారు. కులాల వారిగా సేకరించడం వల్ల దేశంలోని అన్ని సామాజిక వర్గాలు విద్యా, ఉద్యోగ, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, అన్ని రంగాలలో ముందు ఉంటారన్న ఆలోచనతోనే జనాభా లెక్కల్లో కులాల వారిగా సేకరించాలని చెప్పి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కొన్ని దశాబ్దాలుగా గల్లి నుండి ఢిల్లీ దాకా అనేక రకాల పోరాటాలు, ఉద్యమాలు, నిరసన కార్యక్రమాలు, చైతన్య సదస్సులు, బస్సుయాత్రలు, పోరు గర్జనలు, రాష్ట్ర సదస్సులు, ఆమరణ నిరాహార దీక్షలు, ధర్నాలు, తో పాటు ఢిల్లీలోని పార్లమెంటు ముట్టడి లాంటి కార్యక్రమాలతో ఢిల్లీ



ప్రభుత్వంలో చలనం తీసుకురావడం జరిగిందని అన్నారు. దేశంలో ఉన్నటువంటి ఓబీసీ సమాజం ఐక్యతగా ఏప్రిల్ రెండో తారీఖున కదిలి వచ్చి జంతర్ మంతర్ దగ్గర మహా గర్జన సభలో పాల్గొన్న ప్రజానీకాన్ని చూసి కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేసుకొని ఖచ్చితంగా దేశవ్యాప్తంగా జనాభా లెక్కల్లో కులాల వారిగా సేకరిస్తామని చెప్పడం జరిగిందని, దానికి యావత్ ఓబీసీ సమాజం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి వర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం సమయం తీసుకోకుండా జనాభా లెక్కల్లో కులాల వారిగా సేకరించి, చట్టబద్ధత కల్పించి, జనాభా దమాషా ప్రకారం గ్రామపంచాయతీ నుండి చట్టసభల వరకు రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు వంగరి బ్రహ్మం, ముద్దంగుల యాదగిరి, దుస్సా రామ్మూర్తి, మద్దూరి రాములు, శీలం ఉపేందర్ గౌడ్, వంగరి సోమయ్య, పులిమాటి వెంకన్న, వీరభత్తిని మురళి, ఎనగందుల రవి, వంగరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# దళితుడిపై దాడికి పాల్పడిన నిందితులపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

**కొమురవెల్లిఅక్షిత న్యూస్:**

అజయ్ అనే దళితుడిపై దాడికి పాల్పడిన వ్యక్తులను అరెస్టు చేసి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసిన హుస్నాబాద్ ఏసిపి సతీష్ . ఈ సందర్భంగా శనివారం హుస్నాబాద్ ఏసిపి సతీష్ కేసు పై పూర్తి వివరాలు తెలియపరుస్తూ మే 29 నాడు చేర్యాల మండలం వేచరేణి గ్రామంలోని ఎల్లాదాస్ నగర్ ఉబిది అజయ్ బాగా తాగి అందర్నీ తిడుతూ ఎల్లాదాస్ నగర్ లోని హనుమాన్ గుడి లోపలికి వెళ్ళి, అక్కడ ఉన్న చిన్న చిన్న విగ్రహాలను పగలగొట్టి, హనుమాన్ పెద్ద విగ్రహాన్ని కాళ్లతో తన్నినాడు. అప్పుడు ఎల్లాదాస్ నగర్ వాసులు నూనె నవీన్, నూనె వెంకటయ్య, నూనె నర్సింలు, కడమంచి అంజయ్య, నూనె కనకయ్య, నూనె మల్లయ్య, నూనె రాములు, కడమంచి హరీష్, మోతే సంపత్ వీరి అందరి కులం బుడిగె జంగాలు అదేరోజు సాయంత్రం 4 గంటలకు ఉబిది అజయ్ ని ఎందుకు అట్లా పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తున్నావు అని కట్టెలతో ఉబిది అజయ్ ను కొట్టినారు. అనంతరం 6 గంటలకు కొమురవెల్లి గ్రామానికి చెందిన బైరి హరీష్ గొల్ల, పాశం భరత్ కుమార్ ముదిరాజ్, ఎక్కలదేవి శ్రీనివాస్ గొల్ల, మరియు వేచరేని గ్రామానికి చెందిన బూరుగు సురేష్ గౌడ్, తౌట ప్రకటనలో తెలిపారు.

# నేడు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాక



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రేపు అనగా అది వారం నాడు తాటిపాముల గ్రామానికి రానున్నారని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తెలిపారు.దాదాపు 16 కోట్ల రూపాయలతో బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమానికి 60 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభోత్సవం మరియు 25 లక్షల సీసీ రోడ్డు 500 కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తిరుమలగిరి మండలంలోని తాటిపాముల గ్రామానికి రావడం జరుగుతున్నది కావున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రారంభోత్సవాలను జయప్రదం చేయాలని కోరుతున్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల మండల శాఖ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, నాగారం మాజీ జెడ్పిటిసి కడియం పరమేశ్వర్, యువజన జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, నాగారం మండల పార్టీ అధ్యక్షులు లింగయ్య, తుంగతుర్తి నియోజకవర్గ ప్రెస్ క్లబ్ ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్, నాయకులు నాయిని కృష్ణ, ఆఫీస్, దుపల్లి అబ్బాస్, ధరావతు రామోజీ, పేరాల బాలకృష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఆందోళనతో యువకుడి ఆత్మ హత్య

అక్షిత న్యూస్ / గాజులరామారం : పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంగడిపేటలో నివాసం ఉంటున్న వంశీకృష్ణ (26), ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వంశీకృష్ణది భీంపల్లి గ్రామం, శ్రీకాకుళం జిల్లా . హైదరాబాద్‌లో ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్న అతను, గత ఏడాది ఒక పోక్సో కేసులో జైలు శిక్ష అనుభవించాడు. ఆ సంఘటన తర్వాత తీవ్ర మానసిక ఆందోళనతో జీవిస్తున్న వంశీకృష్ణ, శనివారం తెల్లవారుజామున తన ఇంట్లో దూలానికి చీరతో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. వార్త తెలిసిన వెంటనే పేట్ బషీరాబాద్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని



పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ప్రాథమిక దర్యాప్తులో మనస్తాపమే ఆత్మహత్యకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు. కేసు నమోదు చేసి మరింత విచారణ జరుపుతున్నారు.

# అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ కొరడా





**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారంలో అక్రమంగా ఏర్పడిన నివాసాలపై రెవెన్యూ అధికారులు శనివారం కొరడా ఝురిపించారు . సర్వే నెంబర్ 79/1లో ప్రభుత్వ భూమిపై చేపట్టిన అక్రమ నిర్మాణాలను రెవెన్యూ అధికారులు హైడ్రా యంత్రాల సహాయంతో కూల్చివేశారు. హెచ్ఎఎల్ కాలనీలో జరిగిన ఈ కూల్చివేతల సమయంలో పెద్దఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం గమనార్హం. ప్రభుత్వ స్థలంపై కొంతమంది స్థానికులు అనధికారంగా ఇళ్లు నిర్మించుకున్నారు. ఇప్పటికే అధికారులు అక్కడ ఏర్పాటు చేసిన సూచిక బోర్డును కొందరు కబ్జాదారులు తొలగించినట్లు సమాచారం. దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించి, తగిన ఆధారాలు సేకరించి కూల్చివేతలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఇటువంటి అక్రమ నిర్మాణాల నివారణకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భవిష్యత్‌లో కఠిన చర్యలు కొనసాగుతాయని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేపట్టే ముందు అనుమతులు తీసుకోవాలని, లేకపోతే శిక్షనీయ చర్యలు తప్పవని వారు స్పష్టం చేశారు.

# ఐపిఈ 2025లో 100% విజయం సాధించిన పేస్ ఐఐటీ, మెడికల్ చందానగర్ విజయోత్సవం..

## ..మిషన్ జేఈఈ/నీట్ 2026 ప్రారంభం



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

చందానగర్ లో గల పేస్, ఐ ఐ టి ఎడ్యుకేషనల్ ఇన్స్ ట్యూషన్ లో హైదరాబాద్ 03 మే 2025: ఈ విజయాన్ని జరుపుకునేందుకు మరియు ముందున్న లక్ష్యాల గురించి చెప్పేందుకు విజయోత్సవ సభ ను నిర్వహించారు. ఈ సందర్భంగా మిషన్ జేఈఈ/నీట్ 2026 కూడా ప్రారంభించారు.శ్రీ శంకర్ కస్తూరి, డైరెక్టర్, పేస్ ఐఐటీ మరియు మెడికల్‌లి సంస్థ ఆవిర్భావ దినోత్సవం గురించి పూర్తిగా వివరించారు, నేడు హైదరాబాద్ పేస్ విద్యాసంస్థల డైరెక్టర్స్ శ్రీమతి హరిత కస్తూరి మరియు శ్రీమతి చరిత దిట్టకవి మనందరి సమక్షంలో వారి ప్రస్థానాన్ని సుదీర్ఘమైన అనుభవాన్ని సభ సమావేశంలో పంచుకున్నారు. ఫౌండేషన్ బిల్డర్ ద్వారా విద్యార్థుల్లో మాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ మరియు బయాలజీ వంటి సబ్జక్ట్స్ పైన బలమైన పునాది వేసేందుకు సహాయపడుతుంది. ఒలింపియాడ్స్, జేఈఈ , నీట్ లాంటి పరీక్షలకు ఇది మంచి ప్రిపరేషన్ అవుతుంది. మా ఫ్యాకల్టీ అందరూ అనుభవజ్ఞులు. క్లాస్‌రూమ్ మరియు ఆన్‌లైన్ తరగతులు రెండూ అందుబాటులో ఉన్నాయి. పేస్ లో విద్యా విధాన సమాచారం ప్రతి టాపిక్‌కి ప్రత్యేక టెస్టులు ( టి డబ్ల్యూ టి ఎస్ ) సమగ్రమైన కాన్సెప్ట్స్ తో పాఠ్యాంశము క్లియర్ అవుతుందనీ ముఖ్యమైన టెస్టులు ( ఎం టి ఎస్ ), క్యూమలేటివ్ పరీక్షలు జేఈఈ /నీట్ సిద్ధత కోసం వ్యక్తిగత పెర్ఫార్మన్స్ రివ్యూలు, ఫీడ్‌బ్యాక్ సెషన్లుడౌట్స్ క్లియర్ చేయడం కోసం ప్రత్యేక సెషన్లు డిసిప్లిన్‌తో కూడిన, ప్రోత్సహించే వాతావరణం పేస్ దోస్త్ (స్టూడెంట్ ట్రాకింగ్ సిస్టమ్), (గేమిఫైడ్ లెర్నింగ్ యాప్) ద్వారా టెక్నాలజీ సపోర్ట్ ఉంటుందనీ తెలియ జేశారు. ప్రతిభ కనబర్చి విద్యార్థిని విద్యార్థులు స్టేట్ టాప్ –5 ర్యాంకులు" బి నిత్యా ( ఎంపీసీ) – స్టేట్ 2వ ర్యాంక్ జె వైష్ణవి ( బైపీసీ ) – స్టేట్ 3వ ర్యాంక్ మరియు ఇతర రాష్ట్ర ర్యాంకర్లు: ఏరోబా అహ్మద్ ఖురేషి ( బైపిసి ), ఎ కుషాల్ ( ఎంపీసీ), ఎ ఆదిత్య ప్రతీక్ ( యం పీసీ) లను లెక్చరర్ లు మురళీధర్, జయసింహ , విద్యా సంస్థ డైరెక్టర్ శంకర్ లు జ్ఞాపిక లు అందజేసి వారికి అభినందనలు , శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




# జనగణన ,కులగణనతో వెనుకబడిన అన్ని వర్గాల వారికి న్యాయం..

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. రవికుమార్ యాదవ్..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

దేశ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ జనగణన తో పాటు కులగణన చేయాలని తలపెట్టిన చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ శని వారం రోజు హఫీజ్ పేట్ డివిజన్, మైత్రీ నగర్ కమాన్ వద్ద డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జితేందర్ ల సంయుక్త ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ నాయకులతో కలిసి పాలభిషేకం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన జనగణనతో పాటు కులగణన చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు, జనగణన మరియు కులగణన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎంతో ముఖ్యమైన విషయమని, 1872 ప్రారంభమైన ఈ కార్యక్రమం జనగణన అనేది ప్రతి 10 ఏళ్లకోసారి 15 సార్లు కొనసాగించారని, చివరిగా 2011 లో చేపట్టగా తరువాత కోవిడ్ కారణంగా ఆలస్యం జరిగిందని వెల్లడించారు, ఈ వివరాలు సేకరించడం ద్వారావెనుకబడిన అన్ని వర్గాల వారికి సామాజిక న్యాయం, రిజర్వేషన్ల విధానం, వనరుల పంపిణీ, విద్యా ,ఉద్యోగం మరియు ఎన్నో ఇతర ప్రయోజనాలు ఉన్నాయన్నారు, కులాల వాస్తవ జనాభా, ఆర్థిక పరిస్థితి, వారు ఏ ప్రదేశాలలో ఉన్నారో తెలుసుకుని, ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయవచ్చున్నారు, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో డేటా సేకరణ చాలా సులువని, జనగణన ఒక దేశం అభివృద్ధికి మార్గదర్శిని అని అలాగే, కులగణన ఆ అభివృద్ధిలో సమానతను తీసుకువచ్చే సాధనమని అన్నారు, మనందరం ఇందులో భాగస్వాములవ్వాలని కోరారు, ఈ కార్యక్రమంలో నాయకులు నాగులు గౌడ్, బుచ్చిరెడ్డి, రమణయ్య, రామరాజు, అజిత్ కుమార్,మనోహర్, గణేష్ ముదిరాజ్ ,శివారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పట్టాభిరామ్ రాజేష్ గౌడ్, వరప్రసాద్, ప్రభాకర్, శివరాజ్ ,శ్రీనివాస్ ,రాము సత్యనారాయణ రాజు, శ్రీనివాస్ యాదవ్, పత్తి భాష శివ, అభిషేక్,నరేష్, జంగయ్య, చోటా రామ్, ప్రేమ్ రామ్, సురేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# దళిత యువకుని మీద అమానుషంగా దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వెచరేణి గ్రామంలో ఆంజనేయ స్వామి గుడిలోకి ప్రవేశించి గుడిని అపవిత్రం చేశారని ఆరోపణతో మతిస్థిమితం లేని అమాయక దళిత యువకుడ్ని బట్టలు ఊడదీసి తాళ్లతో కట్టి జైశ్రీరామ్, జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ కొంత మంది యువకులు విపరీతంగా దాడి చేస్తూ ఊరేగింపుగా తీసుకెళ్లి గుడి ముందు కూడా అతనిపై అమానుషంగా దాడి చేసి విపరీతంగా కొట్టడాన్ని విచారం వ్యక్తం చేస్తూ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు పూర్వ సహాయ ప్రభుత్వ న్యాయవాది తల్లమల్ల హసేన్ అన్నారు.

## పారిశుధ్య కార్మికులకు అండగా ఉందాం

### కాంగ్రెస్ నాయకులు ఎల్. వెంకటేష్ ముదిరాజ్.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీలో జిహెచ్ఎంసి పారిశుద్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేష్ ముదిరాజ్. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల దినోత్సవం సందర్భంగా పారి శుద్య కార్మికులకు చీరలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉదయమే లేచి చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను ఎక్కడికి అక్కడ శుభ్రపరుస్తూ వారు పనిలో నిమగ్నమై పోతారు వారిని వారి విశిష్ట సేవలను గౌరవించుకోవడం మన సామాజిక బాధ్యత అంటూ తెలియజేశారు.

## ఖమ్మం లో ఇగ్నైట్ పాఠశాల ప్రారంభం

### -సరస్వతీ పూజలో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్సీ మధు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరంలోని కవిరాజ్ నగర్ లోని ఇగ్నైట్ నూతన పాఠశాలలో శుక్రవారం అప్రారంభించారు. సరస్వతీ పూజలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్సీ తాతా మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ అధునాతన వసతులతో నాణ్యమైన విద్యను అందించాలని ఆకాంక్షించారు. పేద మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని ఎమ్మెల్సీ తాతా మధు అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు పాటి మాధవరావు గుర్రం శ్రీహరి దనిశెట్టి రాజేష్ తమ్మ రామకృష్ణరెడ్డి మాట్లాడుతూ గత 25 సంవ త్సరాలుగా విద్యా బోధనలో అనుభవం గడించి పాఠశాలలో నేటి విద్యా బోధనకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి 10వ డివిజన్ కార్పొరేటర్ చావా మాధురీ నారాయణరావు 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపూడి రమాదేవి సతీష్, 13వ డివిజన్ కార్పొరేటర్ ఆళ్ల నిరీషారెడ్డి సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయు మార్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం మండలంలో పర్యటించిన ఎమ్మెల్సీ తాతా మధు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం నాయకులతో కలిసి వివిధ గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలు కలిసి విస్తృత పర్యటన చేసిన జిల్లా అధ్యక్షులు తాతా మధు. తిరుమలాయపాలెం మండలం చంద్రుతండా గ్రామ మాజీ సర్పంచ్ బోడా మంచ నాయక్ తండ్రి కొన్ని రోజుల క్రితం మరణించినారు. వారి స్వగృహంలో చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్. ఇస్లావత్ తండా లో ఇస్లావత్ కిషన్ కుమార్తె వివాహా కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్. ఈ కార్యక్రమంలో ఖమ్మం డిసిసిబి డైరెక్టర్ చావ వేణుగోపాల కృష్ణ తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాషబోయిన వీరన్న మరియు మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆర్మీ రవి మైనార్టీ మండల అధ్యక్షులు చాంద్ పాషా నాయకులు కృష్ణ, మాజీ వార్డ్ మెంబర్ సభ్యులు బోడా రవి తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర్ రావు అక్రమాలపై విచారించి చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజల, ప్రభుత్వ ఆస్తి... కెసిఆర్, భాస్కర్ రావు సొత్తు కాదు

### మినీ రవీంద్ర భారతినీ కెసిఆర్ భారతిగా మార్చింది భాస్కర్ రావు



**మిర్యాలగూడ, మే 3 అక్షిత ప్రతినిధి :**

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు చేసిన అక్రమాలు అవినీతిపై విచారణ జరిపి తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి కోరారు. శనివారం మిర్యాలగూడ పట్టణంలోనీ ఎన్ఎస్పి క్యాంపు లో గల మినీ రవీంద్రభారతి వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రవీంద్ర భారతి పక్కన ఏర్పాటు చేసిన కేసీఆర్ పేరును మున్సిపల్ అధికారులు తొలగించారని, కాంగ్రెస్ పార్టీకి, ఎలాంటి సంబంధం లేదన్నారు. మినీ రవీంద్ర భారతి ఆడిటోరియం కు కేసిఆర్ పేరు కూడా ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. 2006 నుంచి మినీ రవీంద్రభారతి పూర్తయింతవరకు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల నిధులతోనే పూర్తి చేయడం జరిగిందని వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. రూ.9.30 కోట్లతో మినీ రవీంద్ర భారతి అంటూ ఆడిటోరియం నిర్మించడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి పార్టీకి ఎలాంటి సంబంధం లేనప్పటికీ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు కేవలం తన బినామి లకు, కాంట్రాక్టర్లకు, బిల్లులు ఇప్పించుకునేందుకే కళాభారతికి ముందు కేసీఆర్ పేరును పెట్టారని ఈ విషయం ప్రజలందరికీ తెలిసిందేనని అన్నారు. ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టి సిద్ధహస్తుడు భాస్కర్ రావు అని విమర్శించారు. తెలంగాణ గురించి మాట్లాడే హక్కు

బిఆర్ఎస్ నాయకులకు భాస్కర్ రావుకు లేదని వేణుగోపాల్ రెడ్డి అన్నారు. నల్గొండ డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం నల్గొండ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తాజా మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్, కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ సలీంలు మాట్లాడుతూ భాస్కర్ రావు ఆయన తొట్టి గ్యాంగ్ మాటలను ప్రజలు పట్టించుకోరన్నారు. ప్రజల ప్రభుత్వ సొమ్ముతోనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని నిర్మించారని, ఏ పార్టీకి సంబంధం ఉండదన్నారు. మినీ రవీంద్రభారతి ప్రభుత్వ ఆస్తి అని అన్నారు. ఆవాకులు చవాకులు భాస్కర్ రావు మాట్లాడితే ప్రజల నుంచి గుణపాఠం తప్పదు అన్నారు. కాంట్రాక్టర్ల స్వలాభం కోసం పనిచేశారని, బిఆర్ఎస్ హయాంలో ఏ పని చేసినా నాణ్యత లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని, బిఆర్ఎస్ నాయకుల మాటలను ఖండిస్తున్నామన్నారు. 2014 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భాస్కర్ రావును మేమందరము కృషిచేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నీతి నిజాయితీ లేని వ్యక్తిగా మారి కాంగ్రెస్ పార్టీ పైనే విమర్శలు చేయడం తగదన్నారు. అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కలిసి రావాలని వారు కోరారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్లు, ఆయా వార్డుల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జులు దేశిడి శేఖర్ రెడ్డి, పందిరి అనిత, కొమ్మన నాగలక్ష్మి, క్రికెటర్ జానీ, రవినాయక్, రామకృష్ణ, జావేద్, అమృతారెడ్డి, యాదగిరి, ఎండీ.మోయిజ్, ఎండీ.అబ్దుల్లా, ఉబ్బపల్లి కాశయ్య, శ్రీనివాస్ ముదిరాజ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అజహరుద్దీన్, పట్టణ అధ్యక్షుడు పర్వేజ్, ఫారూఖ్ మొహమ్మద్, బాసాని గిరి, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, సోషల్ మీడియా కన్వీనర్ పాదూరి శరత్, ఆలగడప గిరిధర్, బండి యాదగిరిరెడ్డి, గణేష్ పహాడ్ మాజీ సర్పంచ్ నాగునాయక్, గోదాల జానకిరామ్రెడ్డి, మేకల శ్రీనివాసరావు, గుంజ శ్రీను, నాగునాయక్, బూడిద సైదులు, గొట్టిముక్కల లక్ష్మణ్, గోవర్ధన చారి, చక్రి అవుట శీను, విష్ణు, బెజ్జం నాగరాజు, అశోక్ నాయక్ పాల్గొన్నారు.

# నేడు మిర్యాలగూడలో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి సమీక్ష

### హాజరు కానున్న ఎంపి రఘువీర్, ఎమ్మెల్యేలు

**మిర్యాలగూడ, మే 3 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలో ఈ నెల 4న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు నీటిపారుదల, పౌరసరఫరాల సమీక్ష సమావేశం నిర్వహించ నున్నారనీ అధికార ప్రకటనలో తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుండి ఉదయం 9 గంటలకు హెలికాప్టర్ లో బయలు దేరి కోదాడకు 9:50 గంటలకు చేరుకుని అక్కడ వడ్డెర ఓబన్న విగ్రహావిష్కరణ, వంద పడకల ఆసుపత్రి స్థలం పరిశీలన, కోదాడ నియోజకవర్గం నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని, 11:30 గంటలకు అక్కడ బయలు దేరి నకిరేకల్ చేరుకుని అక్కడ నుండి 12:30 గంటలకు మిర్యాలగూడకు బయలు దేరి ఒంటి గంటకు మిర్యాలగూడ చేరుకుని ఎస్పి కన్వెన్షన్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ధాన్యం కొనుగోలు, నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. మిర్యాలగూడ నుండి సాయంత్రం 4 గంటలకు హెలికాప్టర్ లో తుంగతుర్తి నియోజకవర్గంలో తాటిపాముల గ్రామంలో చెక్ డామ్ కం బ్రిడ్జి, సిసి రోడ్డు, డ్రైన్, ప్రభుత్వ పాఠశాల భవనాలకు శంకుస్థాపన చేయనున్నట్లు అక్కడ నుండి 6:20 గంటలకు బేగంపేట విమానాశ్రయంకు చేరుకుంటారని తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు ఎస్పీ కన్వెన్షన్ లో జరిగే ఉమ్మడి నల్గొండ జిల్లా నీటిపారుదల శాఖ, పౌర సరఫరా శాఖ సమీక్ష సమావేశంలో పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు రాష్ట్ర రోడ్డు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొంటారని మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.